ninadam.in
# నినాదం
తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఆగష్టు 8, 2025
సంపుటి - 21 | సంచిక 324 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

- వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం
- ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక
- స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం



6

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహరణ

సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక



## కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన...చేనేత

చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ, (నినాదం):** చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. ▸▸వివరాలు 2లో

## ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం




**అమరావతి,(నినాదం):** తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి దాడులకు ▸▸వివరాలు 2లో

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

## అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తా

- వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ
- మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- నేత కళాకారులకు అండగా నిలుస్తామన్న లోకేశ్

*భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పన రూ.27కోట్లు రుణాలు ఇచ్చాం. 90,765 కుటుబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలి సారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం.*




వివరాలు 2లో..

**మంగళగిరి, (నినాదం):**చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను.

## నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

మూడు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు




*న్యూఢిల్లీ, (నినాదం): రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.*

2

## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు



పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం

పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం

*న్యూఢిల్లీ, (నినాదం): అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది.*

2

## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే

కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి

**న్యూఢిల్లీ, (నినాదం): భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా**



## రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం



- గవర్నర్ నజీబ్‌ను కలిసిన వైకాపా నేతలు
- కడప జిల్లా ఘటనలు వివరించామన్న బొత్స

**విజయవాడ, (నినాదం):** కడప జిల్లాలో రెండు జడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం..పులివెందుల ▸▸వివరాలు 2లో

## చేనేతలకు పెద్దపీట

హామీ మేరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్

మంగళగిరి సభలో మంత్రి సవిత



**మంగళగిరి, (నినాదం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు పెద్దపీట వేయటంతో 2014-2019 కాలంలో చేనేతలకు స్వర్ణయుగంగా గడిరచిందని మంత్రి సవిత అన్నారు. నందమూరి తారక రామారావు నుంచే చేనేతలను ▸▸వివరాలు 2లో

## పేదలకు మెరుగైన వైద్యం

వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం : చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి




**నూజివీడు, (నినాదం):** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటుంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7, 19, 545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటుంబాలకు, రూ,3, 50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటుంబాలకు, రూ,1,58, 134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటుబాలకు అందజేసిన మంత్రి వర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీవల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ▸▸వివరాలు 2లో

## ముదరిన శాతవాహన కాలేజీ వ్యవహారం

ఎమ్మెల్సీ ఆలపాటి బెదిరిస్తున్నారని ప్రిన్సిపాల్ ఫిర్యాదు

తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్న ఆలపాటి



2

## బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



2

## దళిత యువకుడి కిడ్నాప్ చిత్రహింసలు

భూమన అనుచరులుగా గుర్తించిన పోలీసులు




**తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. సెటిల్‌మెంట్లతో ప్రజలను భయపెడుతున్నారు.**

2

## జలవియంలోనే ఉత్తరకాశీ

జాడలేకుండా పోయిన 50మంది - ధారాలిలో హృదయవిదారక దృశ్యాలు

**డెహ్రాడూన్, (నినాదం):** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జలవిలయంతో తల్లడిల్లుతోంది. ఈ ప్రాంతంలో వరుసగా గురువారం కూడా భారీ వర్షాలు , ఆకస్మిక వరదలతో 50 మందికి పైగా జాడ తెలియకుండా పోయారు. ఇప్పటివరకూ 70 మందిని అతికష్టం మీద కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సైన్యం అధికారులు తెలిపారు. పర్యావరణ , భౌగోళికపరంగా అత్యంత నాజూకుగా ఉన్న ఉత్తరకాశీలో మంగళవారం సంభవించిన విపత్తుతో ఇప్పటివరకూ కనీసం నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించారు. జాడ తెలియకుండా పోయిన వారి పరిస్థితి ఏమిటనేది తెలియడం లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి అధికార గణం కూడా సరైన నిర్ధారిత సమాధానం ఇవ్వడం లేదు. దీనితో ▸▸వివరాలు 2లో



## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చి చెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ– విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణ నలోకి తీసుకొన్నట్లు– పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హ మని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు–చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపో వడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఈ కమిటీ– దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీ నంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు– వెల్లడిరచింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు–ంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభి ప్రాయపడిరది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడిరచింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడిరది.

## పేదలకు మెరుగైన వైద్యం

ఆర్జి పెట్టుకున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు–ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు–న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్లు– ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ–సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందుకు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

## దళిత యువకుడి కిడ్నాప్ చిత్రహింసలు

**తిరుపతి, (నినాదం):** కార్ డెకార్స్‌కు సంబంధించిన దుకాణం తనకు ఇవ్వాలంటూ భూమన ప్రధాన అనుచరుడు చైతన్య యాదవ్.. ఓ వ్యక్తిపై దాడికి దిగిన ఘటన మరువక ముందే మరో దారుణం వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి.. తిరుపతి లోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే దళిత యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. గిరిజన యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు వీడియో తీశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు. తిరుపతిలో దాడికి పాల్పడిన వారిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను కూడా వదిలేది లేదు. వైకాపా రాక్షస మనస్తత్వానికి ఈ దాడులే నిదర్శనం. దాడి చేసిన వారి పరామర్శకు పులివెందుల ఎమ్మెల్యే వెళ్తారా?‘ అని హోం మంత్రి అన్నారు. తిరుపతిలో గిరిజన యువకుడిపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల దాడి ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. డ్రైవర్ పవన్ కుమార్‌పై దాడి వీడియో వైరల్‌గా మారడంతో లోతైన విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రంగంలోకి దిగిన పోలీసులు.. కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డి సమక్షంలో, వారి కార్యాలయంలోనే ఈ దాడి జరిగినట్లు భావిస్తున్నారు. బాధితుడు పవన్ తండ్రి నీలం జయరాజు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిగా ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఘటనలో ఇద్దరు ముగ్గురు పాల్గొన్నారని అధికారులు నిర్ధారించినట్లు– తెలుస్తోంది. ఇప్పటికే జగ్గారెడ్డి అనే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, వీరిని మధ్యాహ్నం లోగా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.దళిత డ్రైవర్‌పై దాడి చేసిన అనిల్ రెడ్డితో పాటు– దాడిలో అభియన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఇతరుల పాత్రపైనా కూడా అధికారులు విచారణ చేస్తున్నారు. హింసిస్తూ వీడియోలు తీయడమే కాకుండా వాటిని ఎవరెవరికి పంపారనే అంశంపైనా విచారణ జరుపుతున్నారు. పవన్ కుమార్‌ను ఏ కారణంతో దాడి చేశారు?దళిత యువకుడిని ఇంత పాశవికంగా హింసించడానికి గల కారణాలు ఏంటి అనే కోణంలోను దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తును పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు ఘటనలో కారకులైన అందరిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్స హించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటు–చేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు–, ఆర్థికసాయం అందజేయడం జరిగింది. యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటున్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు– డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటు–ంబ పరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం. నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు– విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. త్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటు–చేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పొరేషన్ ఏర్పాటు–చేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సీఎం సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నానని లోకేశ్ వివరించారు. ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు , మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్ అన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జీవో వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్దిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు. చంద్రబాబు సహకారంతో 31 కమ్యూనిటీ– హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటు–చేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబు గారికి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి–తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య గారిని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్‌గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎంఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని పద్మశాలీలకు తెలియజేస్తున్నానని అన్నారు. చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడిరది ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతే కాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు–చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీ–డీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీ–డీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చి చెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ– విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణ నలోకి తీసుకొన్నట్లు– పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హ మని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు–చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపో వడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఆ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని ఆదేశించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ– దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు– వెల్లడిరచింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు–ంబసభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడిరది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడిరచింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడిరది.

## చేనేతలకు పెద్దపీట

తెలుగు దేశం పార్టీ అక్కున చేర్చుకుందన్నారు. కానీ 2019–2024 మధ్యలో గత ప్రభుత్వం చేనేతల సంక్షేమాన్ని పట్టించుకోకుండా రోడ్డున పడవేయడంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారని, చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్ర బాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేనేతలను అక్కున చేర్చుకున్నారన్నారు. చేనేతల కుటుంబాలకు ఎంతో కొంత జీవనం, నూలు పోగులకు వస్త్రాలుగా తయారు చేసే మనుషుల మానాన్ని కాపాడుతున్నారన్నారు. ని వారికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టటంలో మంత్రి నారా లోకేష్ నిరంతరం సూచనలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాల కోసం ప్రతి నెల ఎగ్జిబిషన్లు, కార్పోరేట్ సంస్థలతో ఎంవోయులు ఏర్పాటు చేస్తున్నామని, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు, చేనేత కస్టర్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల ద్వారాను చేనేత కుటుంబాలు లబ్ది పొందుతున్నా యన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రోజు కేవలం ఒక వృత్తి ని మాత్రమే కాదు మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని, గౌరవించుకుంటున్నామన్నారు. నూలు పోగు ద్వారా మనిషి ఆత్మ గౌరవాన్ని పెంచి, శతాబ్దాలుగా మనిషికి నాగరికత ను నేర్పిన మన నేతన్నలను గౌరవించుకునే గొప్ప అవకాశం ఇది అన్నారు. 1905 లో స్వతంత్ర ఉద్యమం లో భాగంగా జరిగిన స్వదేశీ ఉద్యమం జ్ఞాపకార్థంగా మనం ఇవాళ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటు–న్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 జీరో ప్రావర్టీ కార్యక్రమం లో భాగంగా మంగళగిరి నియోజకవర్గం లో దాదాపు 1330 చేనేత బంగారు కుటు–ంబాలు గా దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. వారికి విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఉపాధి అవకాశాలు అందించటానికి మార్గదర్శులు ముందుకొచ్చారని, ఈ కార్యక్రమం కేవలం పేదరిక నిర్మూలనకు మాత్రమే కాకుండా ప్రతి మనిషి, ముఖ్యంగా మన నేతన్నల ఆత్మ గౌరవంతో, ఆత్మ నిర్భరతతో జీవించేందుకు ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. . జాతీయ చేనేత దినోత్సవానికి మంగళగిరికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ ఆర్టీజీఎస్ మంత్రి నారా లోకేష్, చేనేత మరియు జౌళి శాఖ మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, చేనేత మరియు జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీత, చేనేత మరియు జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి, గుంటూరు రేంజ్ డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసన మండలి సభ్యులు పంచుమర్తి అనూరాధ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేనేత మరియు జౌళి శాఖ సలహాదారు సుచిత్ర ఎల్లా ,రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఛైర్మన్ నందనం అబద్ధయ్య స్వాగతం పలికారు. వీవర్ శాల వద్ద ఏర్పాటు–చేసిన చేనేత స్టాల్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, వీవర్ శాలలో చేనేత కార్మికులతో ముఖాముఖి గా సమావేశం అయ్యారు.

# ముదరిన శాతవాహన కాలేజీ వ్యవహారం

విజయవాడ,: విజయవాడలో శాతవాహన కళాశాల వివాదం వ్యవహారం మరో మలుపు తిరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ వంకాయలపాటి శ్రీనివాస్ తనకు టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో ప్రాణహాణి ఉందని తనను ఆలపాటి బెదిరిస్తున్నారని రక్షణ కల్పించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. తాజా పరిణామాలపై స్పందించిన టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.. కీలక వ్యాఖ్యలు చేశారు.. శాతవాహన కాలేజీ ప్రారంభించి 53 యేళ్లు అయ్యింది.. అనేకమంది పెద్దలు సెక్రటరీలుగా పని చేశారు.. 2011లో నేను సెక్రటరీగా అయిన సమయంలో ఈ ఆస్తిని లోక్ అదాలత్‌లో పెట్టినట్లు– వంకాయలపాటి కామేశ్వరరావు, బోయపాటి అప్పారావు మధ్య వివాదం నడిచింది.. ఆ తరువాత ఈ వివాదం సుప్రీంకోర్టు వరకూ కూడా వెళ్లింది.. ఆ తర్వాత శ్రీనివాసరావు, ప్రజాప్రతిరావు లు కోర్టులో గెలిచి కూడా పిటిషన్ వెనక్కి తీసుకోవడం ఆశ్చర్యం కలిగించింది.. ఆ తరువాత కళాశాలను అర్ధరాత్రి పడగొట్టారని.. రిట్ పిటిషన్ లు విత్ డ్రా చేశారని ప్రజాప్రతిరావు కోర్టు ను ఆశ్రయించారు.. వంకాయలపాటి శ్రీనివాసరావు టెంపరరీ ప్రిన్సిపాల్ గా ఉంటూ రికార్డులు బయటకు ఇచ్చారు.. దీనిపై చర్చకు రావాలని నేను కోరినా ఆయన రాలేదు.. ఫోన్ లో ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే.. నేను బెదిరించానని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు ఆలపాటి. శాతవాహన కళాశాల నడపాలన్నదే మా ఉద్దేశం అని స్పష్టం చేశారు ఆలపాటి రాజేంద్రప్రసాద్.. ఈ నెల 12న సుప్రీంకోర్టులో కేసు విచారణ ఉన్నందునే ఇప్పుడు వంకాయలపాటి శ్రీనివాసరావు కొత్త డ్రామా ఆడుతున్నారు.. అసలు తాత్కాలిక ప్రిన్సిపాల్ గా ఉన్న శ్రీనివాసరావుకు ఈ వివాదంతో సంబంధం ఏమిటని ప్రశ్నించారు.. పద్ధతి మార్చుకో... తప్పు చేయకు అని చెబితే... బెదిరింపులు అంటారా? అని మండిపడ్డారు. ఈ వివాదం లో పోలీసులు కు చిత్తశుద్ధి ఉంటే శ్రీనివాసరావు ను అరెస్టు చేయాలని టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో ప్రాణహాణి ఉందని.. రక్షణ కల్పించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ కు ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేశారు. 2 నెలల క్రితం తనను ఆలపాటి అనుచరులు కళాశాల విషయంలో కిడ్నాప్ చేశారని.. ఆ సమయంలో పోలీసులకు తన కుమారుడు ఫిర్యాదు చేస్తే అర్ధరాత్రి సమయంలో విడుదల చేశారని తెలిపారు. ఇప్పుడు తాజాగా మరోసారి ఆలపాటి తనను ఫోనులో బెదిరిస్తున్నారని వంకాయలపాటి సీపీకి ఫిర్యాదు చేసిన తర్వాత మీడియాకు తెలిపారు.

## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు–కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు– ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

## నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు– సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు ఆ వర్గాలు వెల్లడిరచాయి.

## ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

ఏపీలో చోటులేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

## కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు–, మర మగ్గాలకు 500 యూనిట్లు– వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు– థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు–కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు–ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

## జలవియంలోనే ఉత్తరకాశీ

గల్లంతు అయిన వారి కుటు–ంబాలలో తీవ్ర స్థాయి నైరాశ్యం అలుముకుంది. పలు ప్రాంతాలలో భయానక పరిస్థితి మధ్య చిక్కుపడ్డ దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షితమైన మాత్లీ టౌన్‌కు తరలించినట్లు– అధికారులు తెలిపారు.ఇక ఆకస్మిక వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన ఇక్కడి ధారాలి గ్రామంలో హృదయ విదారక పరిస్థితులు ఉన్నాయి. అక్కడ శిథిలాల కింద పలువురు చిక్కుపడి ఉండటం, చావు బతుకుల మధ్య కొట్టు–మిట్టాడం వంటి ఘటనలు జరిగాయి. దీనితో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున అధునాతన రీతిలో ఉండే హెలికాప్టర్ తరలింపుల పరికరాలను పంపించారు. వీటి ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నిస్తున్నారు. అయితే పలు స్థాయిల్లో విరుచుకుపడుతున్న ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇక్కడి దుర్ఘటన గురించి తెలియగానే కేవలం పావుగంటలోనే తమ బలగాలు ధారాలి గ్రామానికి చేరాయని సైనికాధికారులు తెలిపారు. డెహ్రాడూన్‌కు 422 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాత్లీ టౌన్ ముంపు ఇతరత్రా ముప్పునకు అతీతంగా ఉండటంతో బాధితులను అక్కడికి చేర్చే పక్రియ సైన్యం ద్వారా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేశారు. ఇప్పుడు గల్లంతయిన వ్యక్తుల జాబితాలో పలువురు పౌరులు , తొమ్మండుగురు జవాన్లు , ఓ సైనికాధికారి, ఇతరత్రా సైనిక సిబ్బంది ఉన్నట్లు వెల్లడైంది.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

**న్యూఢిల్లీ, (నినాదం):** బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నా రు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశా మని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభు త్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు– ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

**IN THE COURT OF 3 rd ADDL.CHIEF JUDGE -CUM- MACT, CITY CIVIL COURTS.**
**At: Chatta Bazar, Hyderabad.**
**MVOP No. 41 of 2025**

**BETWEEN:**
Madhu Ravula, .....Petitioner/s.
**AND:**
Sai Srinivasa Logistics, & Anothers .....Respondent/s.

To,
Sai Srinivasa Logistics, Rep. By: Sravani Sappidi, Age:Major, Occ:Business, R/o: Plot No:114, 115,116, Mallikarjuna Nagar, Auto Nagar, LB Nagar, Hyderabad

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance on 29-08-2025 by 10.30 a.m., the matter will be decided in your absence.

**(By Order of the Court)**

**PUTTA THIRUPATHI REDDY**
(AP/52/1996) MA (Eco), LLM (Con)
ADVOCATE
Flat No:1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060.

**IN THE COURT OF THE HON'BLE 19TH SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD**
**O.S.NO. 269 OF 2024**
**Between:**
State Bank of India, Bible House(RP Road) Branch, Situated at Kayjee Mansion, Ranigunj Circle, RP Road, Secunderabad (Branch Code-02788),through its Branch Manager Mr. Jatoth Dinesh S/o. JatothRedya, aged about: 33 years, R/O Hyderabad. ..Plaintiff
**AND**
**Mr. Kura Vijaya Kumar.** ......Defendant

To,
**Mr. Kura Vijaya Kumar**
R/O 2-11-38/B, Cantonment Water Works, Near Balamrai, Paradise, Secunderabad-500003. ...Defendant

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.12,53,589/- The above mentioned Suit is posted for your appearance on 18-8-2025. In case of your failure to attend before the Court on 18-08-2025 -2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

**(BY ORDER OF THE COURT)**
**B.Yogendra Prasad,**
Advocate
H. No.3-5-218/55, Krishna Nagar Colony, Moula-Ali, Hyderabad -500040.

రసాయన ఫ్యాక్టరీల భద్రత చర్యలపై
# అవగాహన కార్యక్రమం
**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



మేడ్చల్‌మల్కాజ్‌గిరి, ఆగస్టు7(నినాదం): మేడ్చల్ మల్కాజ్ గిరి స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తెలం గాణ ప్రభుత్వ ఫ్యాక్టరీల శాఖ గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఫ్యాక్టరీల స్థాయి క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ముఖ్యంగా రసాయన పరిశ్రమల్లో భద్రత చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కర్మాగా రాలు, పరిశ్రమలు, బాయిలర్లు, కార్మిక, కాలు ష్య నియంత్రణ బోర్డు, అగ్నిమాపక సేవల విభాగాలతో కూడి న జిల్లా స్థాయి కమిటీలను ఏర్పా టు చేసి, సేఫ్టీ అవగాహన కార్యక్రమం కింద కర్మాగారాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఫ్యాక్టరీ నిర్వ హణలో సమన్వయంతో స్థానిక పారి శ్రామిక క్లస్టర్లలో అవగాహ న కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె జిల్లా కమిటీని ఆదేశించారు. భారీ నష్టాలను తగ్గించి, మానవ ప్రాణాలను కాపాడే దిశ గా పని చేయాలని అధికారులకు సూచించారు. రసాయన పరిశ్ర మల ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలను కూడా ఆయన అన్నారు. డ్రిల్లు నిర్వహించి ఉపయోగపడే వాటిని గుర్తించాలని, సమీప పరిశ్రమల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం. మనోహర్ రెడ్డి తన ప్రెజెంటేషన్‌లో, నేటి సమావేశం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సిఐ, ఎస్ఐ జిఎస్‌ఐ, ఎఫ్ టి సిసిఐ, బ ఫి ఎల్ వి సభ్యులను, ఫైర్ సేఫ్టీ అధికారులను, కమిటీ సభ్యులను సమావేశంలో పాల్గొన్నారు. బాయిలర్స్ డైరెక్టర్, కార్మిక, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, అగ్నిమాపక శాఖల అధికారులు, 100 కి పైగా ఫ్యాక్టరీ యాజమాన్యాలు సమావేశంలో పాల్గొన్నారు.

# అల్వాల్ లోని వేయి పడగల టిమ్స్ ఆస్పత్రిని పరిశీలించిన కలెక్టర్



అల్వాల్, ఆగస్టు 7 (నినాదం న్యూస్) : అల్వాల్ లోని వేయి పడగల టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. గురువారం అల్వాల్ లోని టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని ఇంకా ఎంత పని పెండింగ్‌లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పలు పాలన పరమైన అనుమతులు కొరకు సంబంధిత కార్యదర్శులతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి భవన నిర్మాణం మొత్తం 7 అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని డిసెంబర్ 2026 వరకు పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్కు వివరించారు. అదేవిధంగా ఆసుపత్రి నిర్మాణానకు అవసరమైన భారీ విద్యుత్ పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జర్నలిస్టులను ఆదుకోవాలి





మహబూబాబాద్, ఆగస్టు7 (నినాదం న్యూస్) : గిరిజన జర్నలిస్టులను ప్రభుత్వం, తెలంగాణ ప్రెస్ అకాడమీ ద్వారా ఆదుకోవాలని తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టుల అసోసియేషన్ (టీయూజేఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుపతి నాయక్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం వేల మంది గిరిజన యువకులు వివిధ పత్రికల్లో, టీవీ ఛానల్ లో జర్నలిస్టులుగా పనిచేస్తున్న ప్రభుత్వం నుండి అందవలసిన కనీస గుర్తింపు సహకారం వారికి లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గత మూడు దశాబ్దాలుగా వివిధ ప్రముఖ ఛానళ్లలో పనిచేసిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చందు విధినిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రెస్ అకాడమీ నుండి కనీస సహాయం అందలేదని అన్నారు. గత ఆరు నెలలుగా ఇంటికే పరిమితమైన చందుకు ఈరోజు తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టుల అసోసియేషన్ తరుపున రూ. 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ ... చందు కు ఆర్థిక సహాయం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అయినా ప్రెస్ అకాడమీ నుండి సరైన స్పందన లేకపోవడంతో తమ సంఘం తరుపున ఆర్థిక సహాయం చేసినట్లు ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. రాష్ట్రంలో గిరిజన జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టుల అసోసియేషన్ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రకటించారు. కొంతమంది గిరిజన జర్నలిస్ట్ పేర్లు చెప్పుకొని తమ స్వప్రయోజనాల కోసం పని చేస్తున్నారని అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు డా. వెంకట్, వినోద్, అశోక్, రాధా కృష్ణ, లాలు,నరేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీయూజేఏ) జిల్లా అధ్యక్షుడిగా నీ పరమాత్మ నాయక్ ను ఎన్నుకున్నారు. మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ తల్లి స్వర్గస్తులైనందుకు నాయకుడు, రాష్ట్ర నాయకులు డాక్టర్ వెంకట్, చందు , వినోద్ తిరుపతి నాయక్, తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ పాటు పలువురు జర్నలిస్ట్ లు మనోహర్ ను పరామర్శించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా మనోహర్ కు అసోసియేషన్ తరుపున ఆర్థిక సహాయం అందజేశారు.

## InCred Financial Services Limited

InCred finance

సమోదిత కార్యాలయం: యూనిట్ నెం. 1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నెం. సి-70, జి బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400 051.

**పూర్తి బకాయి మొత్తాన్ని చెల్లించుటకు నోటీసు**

పైన తెలిపిన దానికి సంబంధించి దిగువ తెలిపిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలందరికీ మరోసారి తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు)చే **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కు** చెల్లించాల్సిన మొత్తం బకాయి రూ.58,66,171.92 గా దిగువ తెలుపబడినది. రుణగ్రహీత వివరాలు **06.08.2025** నాటికి బకాయి మొత్తం రుణ మొత్తం తిరిగి చెల్లించుటకు ఆఫర్ చేసిన సెక్యూరిటీ దిగువ విధంగా ఉన్నవి.

| రుణ ఒప్పంద నెం./ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)ల పేరు | రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం | రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నమోదిత చిరునామాలు. |
|---|---|---|
| LXHYD20221-223542870<br>1. కంజుల హృషీకేష్ రెడ్డి<br>2. కంజుల మధుసూధన్ రెడ్డి రెడ్డి<br>3. కంజుల సుగుణ | 06.08.2025 నాటికి మొత్తం బకాయి ఉన్న మొత్తం రూ. 58,66,171.92 (రూపాయలు యాభై ఎనిమిది లక్షల అరవై ఆరు వేల నూట డెబ్బై ఒకటి మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లించాలి. | 1. కంజుల హృషీకేశ్ రెడ్డి నివాసం ఇంటి నం. 6-31/4 రోడ్ నం.-2, సాయి ఐశ్వర్య కాలనీ, పర్వతపూర్, హైదరాబాద్, తెలంగాణ, (ఇండియా) -500098.<br>2. కంజుల మధుసూధన్ రెడ్డి నివాసం ఇంటి నం. 6-31/4 రోడ్ నం.-2, సాయి ఐశ్వర్య కాలనీ, పర్వతపూర్, హైదరాబాద్, తెలంగాణ, (ఇండియా) - 500098.<br>3. కంజుల సుగుణ నివాసం ఇంటి నెం.6-31/4 రోడ్డు నెం.2, సాయి ఐశ్వర్య కాలనీ, పర్వతపూర్, హైదరాబాద్, తెలంగాణ, (ఇండియా) - 500098. |

సదరు రుణగ్రహీతలు పైన తెలుపబడిన **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఐఎఫ్ఎస్ఎల్) కు** చెల్లించడంలో విఫలమైతే, వారు పైన తెలిపిన పార్టీల యొక్క నష్టపూచి, ఖర్చులు మరియు పర్యవసనాలపై **ఐఎఫ్ఎస్ఎల్** తగిన చట్టబద్ధమైన ప్రొసీడింగ్స్ సివిల్ మరియు క్రిమినల్ చర్యలు చేపడతారు.
ప్రదేశము: తెలంగాణ
తేది: 08.08.2025
సం/- అధీకృత అధికారి,
ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## గాయత్రి షుగర్స్ లిమిటెడ్

GAYATRI

రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 6-3-1090, బి2, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా, టెలిఫోన్: +91 40 2341 4823, 2331 4826, ఫ్యాక్స్: +91 40 2341 4827,
ఇ-మెయిల్: compliance.gayatrisugars@gayatri.co.in, CIN: L15421TG1995PLC020720

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము**

(రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30.06.2025 (ఆడిట్‌కానివి) | త్రైమాసికపు ముగింపు 31.03.2025 (ఆడిట్‌అయినవి) | త్రైమాసికపు ముగింపు 30.06.2024 (ఆడిట్‌కానివి) | సంవత్సరపు ముగింపు 31.03.2025 (ఆడిట్‌అయినవి) |
|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 2,784.92 | 19,525.57 | 1,971.27 | 33,610.84 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (1,859.65) | 3,885.40 | (1,768.83) | 107.25 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (1,859.65) | 3,885.40 | (1,768.83) | 107.25 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (1,859.65) | 3,885.40 | (1,768.83) | 107.25 |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | (1,868.96) | 3,880.60 | (1,779.64) | 70.03 |
| ఈక్విటీ వాటా మూలధనం | 7,430.05 | 7,430.05 | 6,479.71 | 7,430.05 |
| రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీటల్ చూపిన విధంగా | - | - | - | (15,901.94) |
| ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగకపోయిననూ) బేసిక్ (రూ. లలో) | ( 2.50) | 5.29 | 2.73 | 0.16 |
| డైల్యూటెడ్ (రూ. లలో) (*యాంటీ డైల్యూటివ్) | *(2.50) | 3.75 | *(2.73) | 0.11 |

**గమనిక:**
1. పైన తెలిపిన ఫలితములను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 06 ఆగస్టు, 2025న జరిగిన కంపెనీయొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. సెబి (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. ఈ వివరణాత్మక త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.gayatrisugars.com వద్ద కూడా లభ్యమగును.

బోర్డువారి ఆదేశానుసారం
గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కొరకు
సం/- టి. సరితరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00017122)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 07.08.2025

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

**కార్పొరేట్ కార్యాలయం:** 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
**రిజిస్టర్డ్ కార్యాలయం:** కమ్మెర్ జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) (రూల్-8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యం క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది) (ఇక ముందు "SMHFC"గా పిలువబడును) యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీచేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు జరిపినచో "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు, ఎల్ఏఎన్ | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 616439511616485<br>1. మహమ్మద్ ముజీబ్ తండ్రి మహమ్మద్ జహంగీర్ 2. అల్మాస్ ఫాతిమా (సహ-దరఖాస్తుదారు) తండ్రి మహమ్మద్ 3. సైద్ మహమ్మద్ ... | మహబూబ్‌నగర్ జిల్లా & మండలం, ఫైర్ స్టేషన్ ఏరియా, కొస్గి రోడ్ వద్ద ఉన్న వార్డు నెం.1, బ్లాక్ నెం.7, సర్వే నెం. 1013 & 1014లోని 1082.43 చ.అ.ల ప్లింత్ ఏరియా, 150 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్‌లోని భాగములో ఇంటి నెం. 1-7-248/7/ఏ/4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం 58/1, దక్షిణం: గణేష్ ఇంటి ఇం.నెం. 1-7-248/7/ఏ/2, తూర్పు: ప్లాట్ నెం 52లోని ఇం.నెం. 1-7-248/7/ఏ, పశ్చిమం: 10' అడుగుల రోడ్డు. | 13.05.2025<br>10.05.2025 నాటికి రూ.15,50,565.24 (రూ. పదిహేను లక్షల యాభై వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే) | 05.08.2025 |
| 2 | LAN :- 606107510224297<br>1. పిట్ల హరీష్ కుమార్ తండ్రి పిట్ల గోపాల్ 2. పిట్ల రంజని ... | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (పూర్వపు రంగారెడ్డి జిల్లా), ఉప్పల్ మండలం, ఎల్.బి.నగర్ సర్కిల్ జిహెచ్ఎంసి క్రింద, కొత్తపేట గ్రామం, ... నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 61లోని ప్లాట్ నెం. 34 & 35లోని 650 చ.గ.లలో 32.5 చ.గ.లు లేదా 27.17 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 700 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన శ్రీ లక్ష్మీ రెసిడెన్సీలోని 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.201 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మెట్ల కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. 202, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | 13.05.2025<br>10.05.2025 నాటికి రూ.10,74,182/- (రూ. పది లక్షల డెబ్బై నాలుగు వేల నూట ఎనభై రెండు మాత్రమే) | 06.08.2025 |
| 3 | LAN :- 606107210415964<br>1. శ్రీధర్ గుండాల తండ్రి ఉపేందర్ గుండాల 2. శ్రీలత ముద్దు (సహ-దరఖాస్తుదారు) భర్త శ్రీధర్ గుండాల 3. ... ప్రొప్రైటర్ శ్రీధర్ గుండాల | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 101 & 114/1 భాగములలోని ప్లాట్ నెం. 41 & 42లో నిర్మించబడి ఉండి 451 చ.గ.లు లేదా 377.03 చ.మీ.ల విస్తీర్ణములో 53.48 చ.గ.లు లేదా 44.70 చ.మీ.ల విస్తీర్ణము గల సదరు ప్లాట్‌లోని భూమిలో మొత్తం అవిభాజ్య వాటాతో మొత్తం ప్లింత్ ఏరియా ... చ.అ.లు (కామన్ ఏరియా మరియు గోడ మందం మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని) కలిగిన "వై.ఎస్.రెసిడెన్సీ"లోని ... విస్తీర్ణము గల పై సదరు ప్లాట్‌లో భూమి అవిభాజ్య వాటాతో ... చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 102 మరియు 26.74 చ.గ.ల విస్తీర్ణము గల సదరు ఫ్లాట్‌లోని భూమి అవిభాజ్య వాటాతో పాటు 1050 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఇం.నెం. 9-77/4/1/101, మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 40, దక్షిణం: ప్రస్తుతమున్న ప్లాట్లు, తూర్పు: ప్లాట్ నం. 43 & 44, పశ్చిమం: 25' వెడల్పు రోడ్డు. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నంబర్లు 101 మరియు 102 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ & మెట్లు, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | 13.05.2025<br>10.05.2025 నాటికి రూ.27,36,219.69 (రూ. ఇరవై ఏడు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల పంతొమ్మిది రూపాయలు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) | 06.08.2025 |
| 4 | LAN :- 605639511323761<br>1. తిప్పర్తి లక్ష్మి ... 2. ... 3. శ్రీ రాజరాజేశ్వరి కిరాణ అండ్ జనరల్ స్టోర్స్, ప్రొప్రైటర్ తిప్పర్తి లక్ష్మి | సిద్దిపేట్ జిల్లా, హుస్నాబాద్ పట్టణం మరియు మున్సిపాలిటీ మండలం వద్ద ఉన్న 454 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా కలిగిన 105 చ.గ.లు లేదా 87.78 చ.మీ.ల విస్తీర్ణము గల ... 16-14/1 ... [illegible] | 15.05.2025<br>10.05.2025 నాటికి రూ.10,30,210.33 (రూ. పది లక్షల ముప్పై వేల రెండు వందల పది రూపాయలు మరియు పైసలు ముప్పై మూడు మాత్రమే) | 07.08.2025 |

ప్రదేశం: మహబూబ్‌నగర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సిద్దిపేట్, తెలంగాణ
తేది: 05.08.2025 / 06.08.2025 / 07.08.2025
సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షం
## లోతట్టు ప్రాంతాలు జలమయం

**జవహర్ నగర్ ఆగస్టు 7 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం కురిసిన భారీ వర్షానికి కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలు జలమయమయ్యాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలైన పాపయ్య నగర్ కాలనీ, సంతోష్ నగర్, లక్ష్మీనరసింహ కాలనీ, బీరప్ప గడ్డ, వికలాంగుల కాలనీ, చెన్నాపురం, దేవేందర్ నగర్, గబ్బిలాల పేట, నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీ, కేఎన్ఆర్ కాలనీ, కేఎన్ఆర్ కాలనీ ఫేస్ టు, దోబీ ఘాట్, దొండ తోట, న్యూ అంబేద్కర్ నగర్, రాయన్న కాలనీ, ప్రాంతాలన్నీ వర్షపు నీటితో జలనయమయ్యాయి. ప్రధాన వీధులన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. ప్రధాన రహదారి అంబేద్కర్ నగర్ నుండి బాలాజీనగర్ వరకు ఉన్న ప్రధాన రహదారులు వర్షపు నీటితో పూర్తిగా నిండిపోయాయి. భారీ వర్షానికి తోడు, విద్యుత్ సరపరా నిలిచిపోవడంతో ప్రధాన రహదారిలో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్‌తో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

**అనుబంధం-4 (రూల్ 8(1))** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **భౌతికముగా** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1 . శ్రీ జయకుమార్ రాంశెట్టి, ...రుణగ్రహీత 2. శ్రీమతి శివనాగలక్ష్మి రాంశెట్టి, ....సహ-రుణగ్రహీత నివాసం: ఫ్లాట్ నం.412, శ్రీ సాయి అనురాగ్ న్యూ టౌన్ ఫేజ్-2, తూముకుంట గ్రామం, శామీర్‌పేట(మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ, భారతదేశం- 500078. రుణం నెం. AP/HDB/TRKP/A000000068. | 14/11/2024 & రూ. 46,01,996/- (రూపాయలు నలభై ఆరు లక్షలు ఒక వెయ్యి తొమ్మిది వందల తొంభై ఆరు మాత్రమే) | 28-05-2025. & Rs. 48,29,976/- | 06-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, తూముకుంట గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.93 భాగములోని 2136.22 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో 44.50 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో 1170.0 చ.అ.ల (కామన్ ఏరియా & ఒక కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో "ఎస్.కె. రెసిడెన్సీ" అని పిలువబడే కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.105 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 93లో మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ భూమి, తూర్పు: సర్వే నెం. 93లో మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ భూమి, పశ్చిమం: సర్వే నెం. 93లో మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ భూమి. | | | |
| 2 | 1. శ్రీ ఎంజమూరి పెదనాగేష్, ...రుణగ్రహీత 2. శ్రీమతి ఎంజమూరి పద్మ ...సహ-రుణగ్రహీత నివాసం: ఇం.నెం. 7-40, నేరేడుచర్ల, అర్బన్ మిర్యాలగూడ, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, భారతదేశం- 508218. రుణ నెం.: AP/HDB/NLGD/A000000121. | 24/07/2024 & రూ. 8,21,318/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఒక వేల మూడు వందల పద్దెనిమిది మాత్రమే) | Dt.07/08/2025 & Rs.9,78,243/- | 05/08/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల టౌన్ మరియు మండలం, బ్లాక్ నెం.7 వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో 345 చ.అ.ల ప్లింత్ ఏరియా, 50 చ.గ.ల విస్తీర్ణము గల భూమి, ఇంటి నెం.7-40 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎంజమూరి లక్ష్మి ఇల్లు-30-0, దక్షిణం: మునిసిపాలిటీ రోడ్డు-30-0, తూర్పు: నాగులపాటి రాఘవయ్య ఇల్లు & దారి-50-0, పశ్చిమం: షేక్ ఖాజా మొయినుద్దీన్ స్థలం. | | | |
| 3 | 1. శ్రీ కన్నెబోయిన యశ్వంత్ ...రుణగ్రహీత 2. శ్రీ కన్నెబోయిన వెంకటేశ్వర్లు ...సహ-రుణగ్రహీత 3. శ్రీమతి కన్నెబోయిన కవిత ...సహ-రుణగ్రహీత ఇం.నెం. 2-150, నడిగూడెం, నడిగూడెం, నడిగూడెం, తెలంగాణ- 508234. LAN NO: AP/HDB/SRPT/A000000175 | 29.10.2024 & రూ. 8,50,878/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | Dt.07/08/2025 & Rs.10,23,927/- | 01-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- సూర్యాపేట్ జిల్లా, నడిగూడెం మండలం, నడిగూడెం రెవెన్యూ గ్రామం, మొత్తం విస్తీర్ణము 286 చ.గ.లు లేదా 239.09 చ.మీ.ల భూమి & ఇం.నెం. 2-180 గల కూల్చివేసిన మరియు కొత్తగా నిర్మించిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కన్నెబోయిన లింగయ్య ఇల్లు. పశ్చిమం: చంద్రకాని కిరణ్ ఇల్లు, ఉత్తరం: కన్నెబోయిన జశ్వంత్ స్థలం, దక్షిణం: గ్రామపంచాయితీ రోడ్డు. | | | |
| 4 | 1. శ్రీమతి భీంశెట్టి అనూష్ ...రుణగ్రహీత 2. శ్రీ భీమిశెట్టి ఆంజనేయులు ...సహ-రుణగ్రహీత నివాసం: ఇం.నెం. 1-78, రామాలయం వీధి, సోమారం, నేరేడుచర్ల, అర్బన్, హైదరాబాద్ వన్, ఆంధ్ర ప్రదేశ్, భారతదేశం- 508218. రుణం నెం. AP/HDB/NLGD/A000000134. | 24/07/2024 & రూ. 9,31,845/- (రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల నలభై ఐదు మాత్రమే) | Dt. 07/08/2025 & Rs.10,85,505/- | 05/08/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- సూర్యాపేట్ జిల్లా, నేరేడుచర్ల మండలం, సోమవారం గ్రామ పంచాయితీ, బ్లాక్ నెం.1 వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో 297 చ.అ.ల ప్లింత్ ఏరియా, 129 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో ఇంటి నెం. 1-62 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: భీమిశెట్టి జయమ్మ ఇల్లు, దక్షిణం: భీశెట్టి యేసు స్థలం, తూర్పు: సిసి రోడ్డు. పశ్చిమం: కలాం వెంకటేశ్వర్లు ఇల్లు. | | | |

ప్రదేశం: కరీంనగర్,
తేది: 08.08.2025
(అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెంబ. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి బకాయి మొత్తం రూ./ |
|---|---|---|---|---|
| 1 | 1. **అనిల్ వెజిటబుల్ ట్రేడర్స్,** ఇం.నెం. 9-99, డబ్ల్యుఎస్‌సి లెనిన్ నగర్, మీర్‌పేట్, మేడిబౌలి, సరూర్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500058, తెలంగాణ మరియు ఇంకా ఇక్కడ కూడా: ఫ్లాట్ నెం. 13, సౌత్ పార్ట్, సర్వే నెం. 19, శివరాజ్ బహదూర్, హెచ్/ఓ. నాదెర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, హైదరాబాద్-500058. **2. కుమ్మరి సరోజమ్మ,** ప్లాట్ నెం. 13 ఎస్/పి, 1వ అంతస్తు, మల్లికార్జున కాలనీ, నాదెర్‌గుల్, రామాంజనేయ దేవాలయం దగ్గర, హైదరాబాద్-500058, తెలంగాణ. **3. కుమ్మరి జయన్న,** ప్లాట్ నెం. 13 ఎస్/పి, గ్రౌండ్ ఫ్లోర్, మల్లికార్జున కాలనీ, నాదెర్‌గుల్, రంగారెడ్డి, హైదరాబాద్-500058, తెలంగాణ. | 39764729 | ఎన్‌పిఏ తేది: 03-07-2025. డిమాండ్ నోటీసు తేది: 29-07-2025 | తేది: 29-07-2025 నాటికి రూ. **43,42,404.33** మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీ యొక్క షెడ్యూల్:** తెలంగాణ రాష్ట్రం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మం॥, హెచ్/ఓ. నాదెర్‌గుల్ గ్రా॥, శివ్రాల్ బహదూర్ వద్ద సర్వే నెం. 19లో 100 చ॥గ॥లు దానికి సమానమైన 83.60 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 13లో గల 1400 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగి ఆర్.సి.సి. రూఫ్ (గ్రౌండ్ ఫ్లోర్ 700 చ॥అ॥ల మరియు మొదటి అంతస్తు 700 చ॥అ॥ల) ఇం.నెం. 12-3-ఎస్ఏ0003 (పిటిఐఎన్ నెం. 1177030969) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 13 ఉత్తర భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. 12, **తూర్పు:** ప్లాట్ నెం. 24, **పడమర:** 25' వెడల్పు రోడ్డు.

తేది: 07.08.2025, ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెంబ. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి బకాయి మొత్తం రూ./ |
|---|---|---|---|---|
| 1 | 1) **మెస్సర్స్ హర్షిత మటన్ షాప్,** ఇం.నెం. 4, నాదెర్‌గుల్, తుర్కయాంజల్, హైదరాబాద్, రంగారెడ్డి-501510, తెలంగాణ మరియు ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 4, ఎస్/పి, సర్వే నెం. 662, నాదెర్‌గుల్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి-501510. **2. టింగ్లికల్ చందర్,** ప్లాట్ నెం. 4, నాదెర్‌గుల్, తుర్కయాంజల్, రంగారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి-501510, తెలంగాణ. **3. టింగ్లికర్ లత,** ప్లాట్ నెం. 4, నాదెర్‌గుల్, తుర్కయాంజల్, సరూర్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి-501510, తెలంగాణ. | 38818252 | ఎన్‌పిఏ తేది: 03-07-2025. డిమాండ్ నోటీసు తేది: 29-07-2025 | తేది: 29-07-2025 నాటికి రూ. **24,43,121.83** మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీ యొక్క షెడ్యూల్:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి. నగర్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద (ఇంతకుముందు సరూర్‌నగర్ మం॥), బాలాపూర్ మం॥, నాదెర్‌గుల్ గ్రా॥ వద్ద సర్వే నెం. 662లోని ప్లాట్ నెం. 4 ఉత్తర భాగములో 166 చ॥గ॥లు లేదా దానికిసమానమైన 138.79 చ॥మీ॥ల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 650 చ॥అ॥లు & మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 650 చ॥అ॥లు, మొత్తం ప్లింత్ ఏరియా 1300 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్ ఇం.నెం. 5-79/2 (పిటిఐఎన్ నెం. 1177020053) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** అంకన్‌గారి పెంటయ్య కు చెందిన ప్లాటు, **దక్షిణం:** ప్లాట్ నెం. 4 దక్షిణ భాగము, **తూర్పు:** తోట వెంకట్ రెడ్డి కి చెందిన భూమి, **పడమర:** 66' వెడల్పు రోడ్డు.

తేది: 08.08.2025, ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇనెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | **1. లక్ష్మి ఆన్‌లైన్ సర్వీసెస్,** ఇం.నెం. 8-226/ ఎన్‌హెచ్ 65, సర్వీస్ రోడ్, శ్రీ వెంకటేశ్వర టాకీస్ కాంప్లెక్స్, ఉరుమడ్ల రోడ్, చిట్యాల, నల్గొండ-508252, తెలంగాణ. మరియు ప్లాట్ నెం.39 & 40, సర్వే నెం.344, చౌటుప్పల్ గ్రామం, మండలం చౌటుప్పల్, నల్గొండ- 508252. **2. వెంకటేశం పెద్దగోని, 3. రమేష్ పెద్దగోని, 4. పెద్దగోని ధనమ్మ, 5. పి. అంజయ్య, 6. స్వప్న పెద్దగోని, 7. పెద్దగోని మౌనిక, నెం.2 నుండి 7 వరకు నివాసం:** ఇం.నెం. 5-350/3, హనుమాన్ నగర్, చౌటుప్పల్, నల్గొండ, వాటర్ ట్యాంక్ దగ్గర, నల్గొండ-508252, తెలంగాణ | 37180220 | ఎన్‌పిఏ తేది 03-12-2024. డిమాండ్ నోటీసు తేది 19-07-2025 | 17-07-2025 నాటికి రూ. 74,40,401.87 మరియు వాస్తవముగా విడిపించుకునేంత వరకు అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగీక ఖర్చులు, వ్యయాలు & ఛార్జీలు మొదలైనవి |

**సెక్యూరిటీల షెడ్యూల్-1:-** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్ క్రింద తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ గ్రామం వద్ద ఉన్న నివాస ఏరియా, హనుమాన్ నగర్, బ్లాక్ నెం.5, సర్వే నెం. 344లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్‌తో కవర్ చేయబడి ఉండి 1350 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 250.80 చ.మీ.లకు సమానమైన 300 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 39 & 40లో నిర్మించబడిన ఇంటి నెం.5-350/3 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల లేన్, దక్షిణం: 3 అడుగుల లేన్, తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 08-08-2025, ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. సామ్ ఎంటర్‌ప్రైజెస్, 9-10-125, దిల్‌వర్ష్ నగర్, రేతిబౌలి, గోల్కొండ, హైదరాబాద్-500008, తెలంగాణ. మరియు: ఇంటి నంబర్ 9-11-303, అక్తరి మసీదు, గోల్కొండ కోట, హైదరాబాద్-500008. **2. మొహమ్మద్ అమానుల్లాఖాన్, 3. అమీన్ ఫాతిమా, క్ర.సం. 2 & 3:** 9-11-303, గోల్కొండ, గోల్కొండ కోట, హైదరాబాద్-500008, తెలంగాణ. | 19896763 | ఎన్‌పిఏ తేది 02-06-2025. డిమాండ్ నోటీసు తేది 19-07-2025 | 17-07-2025 నాటికి రూ.24,23,096.40 మరియు వాస్తవముగా విడిపించుకునేంత వరకు అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగీక ఖర్చులు, వ్యయాలు & ఛార్జీలు మొదలైనవి |

**సెక్యూరిటీల షెడ్యూల్-:** హైదరాబాద్, సబ్ జిల్లా ఎస్ఆర్ఓ గోల్కొండ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హైదరాబాద్ (సౌత్) పరిధిలోని టిఎస్, హైదరాబాద్, గోల్కొండ ఫోర్ట్, అక్తారి మజీద్ గోల్కొండ కోట వద్ద ఉన్న 216.00 చ.గ.లు లేదా 180.57 చ.మీ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 9-11-303 (పిటిఐఎన్ నం. 1070904000) గల ఇల్లు యావదాస్తి. ఉత్తరం: హౌస్ హై లెవల్, దక్షిణం: పాసేజ్, తూర్పు: పొరుగువారిది శ్రీ షేక్ జహంగీర్ ఇంటి నెం.9-11-303, పశ్చిమం: శ్రీ రఫీక్ హుస్సేన్ ఖాన్ ఇల్లు.

తేది: 08-08-2025, ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

# కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా.. ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 -జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి బీరప్ప నగర్ టెంపుల్ రోడ్, జగద్గిరి నగర్ రోడ్ నెం.1 కాలనీలలో సుమారు 25 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్,మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్,మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహారెడ్డి, బ్రహ్మానందాచారి, సాజిద్, విష్ణు, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగానికి ప్రభుత్వం చేయూతనివ్వాలి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ చేనేత కార్మికుల వెతలు మాత్రం ఆగడం లేదు వారి బతుకులు మారడం లేదని, చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనివ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం వేడుకలలో ముఖ్యఅతిథిగా ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరనరాన పోగులను చేసి తమ రక్తాన్ని రంగులుగా అద్ది గుండెలను కండెలుగా మార్చి,చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి, మనిషికి నాగరికతను అందించిన ఘనత చేనేత కార్మికులది అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి అహింసా ఉద్యమానికి నాంది పలికింది చేనేత రంగం అన్నారు. ఆనాడు విదేశీ వస్త్రాల బహిష్కరణ చాలెంజ్ లక్ష్యంతో స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ చేనేత కార్మికుల వెతలు మాత్రం ఆగడం లేదు వారి బతుకులు మారడం లేదని అన్నారు. అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన నేతన్నలది అలాంటి నేతన్నలు ఈరోజు అన్నమో రామచంద్రా అంటూ బతుకు జీవనం కోసం గుజరాత్, మహారాష్ట్రలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఆగడం లేదన్నారు. నేడు చేనేత కార్మికులు బీడీ కార్మికులుగా మారుతున్న దుస్థితి మనం చూస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరల పంపిణీలో దోపిడీకి తెరలేపి మన చేనేత కార్మికులకు మొండి చేయి చూపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చేనేత కార్మికుల బతుకు జీవనం మాత్రం మారడం లేదు కారణం వారికి ప్రభుత్వం చేయూతను అందించడంలో విఫలం చెందుతుంది. వడ్డీ లేని రుణాలు లేవని,రుణమాఫీ లేదని, చేనేత యంత్రాలకు సబ్సిడీ ఇవ్వడం లేదని, చివరికి చేనేత కార్మికుల నూలు పోగులతో ఉరేసుకోవాల్సిన దుస్థితి నేడు తెలంగాణలో ఉందని మండిపడ్డారు. వెంటనే చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనివ్వాలని వారికి ఉపాధి కల్పిస్తూ వారికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు.అనంతరం చేనేత కార్మికులను శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు స్వామి యాదవ్, గిరిబాబు, చేనేత సాకార సంఘం అధ్యక్షులు రామకృష్ణ, సత్యపాల్, ప్రసాద్,విజయలక్ష్మి, బిజెపి నాయకులు కిషోర్, నాగరాజు, బొట్టు వెంకటేష్, పల్నాటి కార్తీక్, వేరేందర్, రవి, లక్ష్మణ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# 15 నాటికి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి

సాదా బైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలి

ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేస్తాం

మండల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు07(నినాదం):** ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూసమస్యల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, ఎన్ని దరఖాస్తులు పరిశీలన జరిగింది, ఆగస్టు 15 నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాదా బైనామా కు సంబంధించి ఉన్న 49 వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. సాదా బైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు సంబంధించి నోటీసులు జారీచేసి, రోజు మండలస్థాయిలో దరఖాస్తుల పరిష్కారం పూర్తిచేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం చేయడంలో మంచి పురోగతి సాధించాలని అన్నారు. దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా తప్పులు జరగడానికి వీలు లేదని అన్నారు. ప్రతి మండలంలో 10శాతం దరఖాస్తులను జిల్లా స్థాయి లో ర్యాండమ్‌గా చెక్ చేయడం జరుగుతుందని, భూ భారతి చట్టం నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదని, ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని, ఈ వివరాలు రోజు నోటిపై చేసిన నమూనాలో రిపోర్ట్ చేయాలన్నారు. డివిజన్ పరిధిలో వెనకబడిన మండలాలపై రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు మండల తహసిల్దార్‌లతో సమీక్షించుకుంటూ రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండేలా చూడాలన్నారు. సాదా బైనామా దరఖాస్తులలో ముందు నోటీసులు జారీచేయాలని, అనంతరం నిబంధనల ప్రకారం భూభారతి చట్టం,సాదా బైనామా గైడ్‌లైన్స్ ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులు పక్కన పెట్టుకోవాలని, హైకోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కార ప్రక్రియ చేపట్టాలన్నారు. అంతకు ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి తహసీల్దార్లతో సమీక్షించారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే, మంత్రులు, డిప్యూటీ సీఎం ల సమయం తీసుకుని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏనూరులో 40 ఇండ్లను లబ్ధిదారులు ఆక్రమించారని, దీనిపై నివేదిక అందించాలని తహసిల్దార్‌ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇండిపెండెంట్‌గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు ఇందిరమ్మ ఇండ్ల తరహాలో లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని, ఆసక్తి అర్హత గల లబ్దిదారులను వారం రోజులలో ఎంపిక చేయాలని ఆదేశించారు. సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, జిల్లాలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ స్కీం పర్యవేక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

## కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్




**ఖమ్మం, ఆగస్టు07(నినాదం):** జల్ జీవన్ మిషన్ పథకం క్రింద సృష్టించిన మౌళిక వస తుల కల్పన పనుల పురోగతి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్‌లి అన్నారు.జల్ జీవన్ మిషన్ పై తెలం గాణ, ఝార్ఖండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భం గా లికేంద్ర జల్‌జీవన్ మిషన్ అదనపు కార్య దర్శి కమల్ కిషోర్ సోన్ మాట్లాడుతూలి జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకా లను పర్యవేక్షించేందుకు డాష్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన లాగిన్ వివరాలను జిల్లా కలెక్టర్లు తీసుకుని వారి పరిధిలోని పనులను పకడ్బందీగా పర్య వేక్షించాలని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యు లర్‌గా నిర్వహించి జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పై సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాల మినెట్స్ కాపీలను ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నా రు. త్రాగునీటి సరఫరా సోర్స్ బలోపేతం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు త్రాగు నీటి సరఫరా వివరాలను అప్‌డేట్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, ఈఈ మిషన్ భగీరథ లాగిన్ క్రియేట్ చేయడం జరిగిందని, గతి శక్తి క్రింద 2,571 కి.మీ. పనులు పూర్తిచేశామన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్‌గా జరుగుతున్నాయని అన్నారు. తాగునీటి బల్క్ సరఫరా పనులు పూర్తిఅయ్యాయని అన్నారు. అంగన్వాడీ కేం ద్రాలు, పాఠశాలలో తాగునీటి సరఫరా పనులు కాకపోతే కొత్తగా మంజూరు చేసేం దుకు అవకాశం పరిశీలించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో తాగునీటికి సంబంధించి ఎటువంటి పెండింగ్ పనులు ఉన్నాప్రతిపాద నలు సిద్ధం చేయాలని అన్నా.రు. సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, ఇఇ పుష్పలత, వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు హాజరయినట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బగ్గలి అజయ్ రజక తెలిపారు. దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైన ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7న ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని ఉద్యమ శక్తులు ఈ మహాసభను పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగిందన్నారు. అలాగే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వంచే చట్టపరంగా అమలు చేసే వరకు ఉద్యమించి సాధించుకుంటామని తెలిపారు. చట్టసభల్లో బీసీ మహిళలకు ప్రత్యేక కోట ద్వారా బేషరతుగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ హన్స్ రాజ్ గంగారామ్, మానిక్ రావ్ ఠాక్రే,కేంద్ర,రాష్ట్ర మంత్రులు హాజరయ్యారన్నారు.

## నారాయణలో రక్షాబంధన్ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** నగరం లోని సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలలో రక్షా బంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో గురువారం విద్యా ర్థులందరూ కలిసి రక్షా బంధన్ ప్రాము ఖ్యతను తెలుసుకున్నారు. అక్కా చెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీలు కట్టి, ప్రేమ, ఆప్యాయతలను పంచుకున్నారు. పాఠశాల జీఎం శివాజీ మాట్లా డుతూ రక్షా బంధన్ అనేది సోదర, సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలిపే పండుగ అని, ఈ పండుగను జరుపుకోవడం ద్వారా పిల్లలు ఒకరికొకరు సహాయం చేసుకోవడం, ప్రేమగా మెలగడం నేర్చుకుంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ చందన మాట్లాడుతూ సోదరులు ఎల్లప్పుడూ తమ సోదరీమణులకు రక్షగా ఉండాలని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థులలో సోదరభావం, స్నేహ భావాన్ని పెంపొందించేలా ఉందని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ రక్షాబంధన్ వేదికలలో పాఠశాల కోఆర్డినేటర్స్ అజీమా, కల్పన , వైస్ ప్రిన్సిపాల్ తిరుమల పాల్గొన్నారు. నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి విద్యార్థులందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులలో సోదరభావం, సోదరీమణుల విలువలను పెంపొందించడం కొనసాగించాలని ఆశించారు.

## మూడు రోజులకు మించి జ్వరం వస్తే తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 7 ( నినాదం)** 3రోజులకు మించి జ్వరంతో బాధప డుతున్నట్లయితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ, ఇన్ పేషెంట్ , మందుల స్టాక్ రిజిస్టర్,తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వేను నిర్వహించడం జరుగుతున్నదని, అయితే వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రజలు సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను జ్వరం వచ్చినప్పుడు తక్షణమే డాక్టర్ ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. ప్రత్యేకించి 3 రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్‌తో చూయించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు, అన్ని రకాల జబ్బులకు ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాక అవసరమైన మందులు సైతం సిద్ధంగా ఉన్నాయని, అందువల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలో ఎప్పటికప్పుడు జ్వరపీడితులను గమని స్తూ ఉండాలని, ఆశ, అంగన్వాడి కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని, ఇందుకు గాను మందులతో పాటు, ఇతర పరీక్షలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులు, తదితరులు ఉన్నారు

## డిక్లరేషన్ బీసీల పేరుతో డెసిషన్ మైనారిటీల కోసం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** డిక్లరేషన్ బీసీల పేరుతో డెసిషన్ మైనారిటీల కోసం అని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి విమర్శించారు. బీజేపీ జిల్లా కార్యాలయం లో గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమే బీజేపీ లక్ష్యమన్నారు. సామాజిక న్యాయం బీజేపీ తోనే సాధ్యమని, బీసీలకు న్యాయం చేసింది బీజేపీ మాత్రమేనని,బీసీ ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ప్రసుత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము లాంటి సామాన్యులను గౌరవ స్థానాలకు చేర్చిన ఘనత బీజేపీదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఇచ్చి, మైనారిటీ రిజర్వేషన్ అమలు చేయడం మోసం కాదు అంటే మరేంటి అని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల కోసం ఏ పని చేశారో ఒక్కటైనా చెప్పగలరా అని, బీసీ ఓటుతో గెలిచి మైనారిటీ వర్గాలకే పదవులు ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ బీసీలకు గౌరవం, అవకాశాలు, భవిష్యత్తు ఇస్తోంది అని కాంగ్రెస్ మాయ మాటలు మాత్రమేనని, బీసీలను ఓటు బ్యాంక్‌గానే కాదు, నాయకత్వ శక్తిగా చూస్తుందన్నారు. మోదీ పాలనలో బీసీకి గౌరవం ఉందని, కాంగ్రెస్ పాలనలో మోసం మాత్రమే ఉందని తెలిపారు. బీసీల పేరుతో పిక్నిక్‌లు చేస్తున్న వారిని ప్రజలు ఎప్పటికైనా గమనిస్తారని, బీసీల హక్కుల కోసం పోరాడేది బీజేపీ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ మాజీ మున్సిపల్ చేర్మెన్ కంచెట్టి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,నిమ్మల శ్రీనివాస్,బీజేపీ నాయకులు డాక్టర్ కొండ ఆశన్న,అమంద్ విజయ్, రాంచందర్,మాస్టర్ శంకర్, సంతోష్, ముత్యాలు, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మల్లేష్ గుప్తా, రాదా, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీహెచ్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చలో ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ నేతలు అక్కడ కాంగ్రెస్ అగ్రనేతలను కలిసారు. మాజీ పీసీసీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు వి.హనుమంతురావును జిల్లాకు చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, రామకృష్ణ, దయాకర్ గౌడ్, అసద్ భాయ్, సంఘం సాయిలు ,సుభాష్ ,ఆకుల మహేందర్, ఉల్లెంగ నాగరాజ్, మాజీ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, దాత్రిగా భాస్కర్ లు వీహెచ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.

# నేత కార్మికుల సంక్షేమానికి కృషి

**కార్మికులందరికీ హెల్త్ కార్డులు, బీమా: కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 7 (నినాదం):** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కషి చేస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌకనుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మి కులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిసామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితకంటిఆపరేషన్లు చేయిస్తామన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురు కులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభు త్వానికి విన్న విస్తామని అన్నారు.కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లు మం జూరు చేస్తామన్నారు. అనంతరం జిల్లా నుంచి పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్ట రేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశారు. చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మ శాలి సంఘం గౌరవా ధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్య క్షులు, పద్మశాలి సంఘం నాయకు లు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# శివాజీ బీడీ కంపెనీ కార్యాలయం ఎదుట టీయూసిఐ ధర్నా



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** శివాజీ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మి కుల సమస్యల పరిష్కరించాలని నగరంలోని శివాజీ బీడీ కంపెనీ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూని యన్ (టీయూసిఐ)ఆధ్వర్యంలో వందలాది మంది బీడీ కార్మికులతో ధర్నా నిర్వహిం చారు. మూడు గంటలకు పైగా కార్మికుల ధర్నా చేయడంతో దిగివచ్చిన శివాజీ కంపెనీ జనరల్ మేనేజర్ ధర్మేంద్ర గాంధీ, కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రావణిల సమక్షంలో యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనమాల కృష్ణ, ఎం.నరేందర్ లు మాట్లాడుతూ శివాజీ బీడీ కంపెనీ యాజ మాన్యం కార్మికులపై వివక్ష చూపుతుం దన్నా రు. కార్మికులకు సరిపడా పని దినాలను, నాణ్యమైన తునికాకు, పొగాకును ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాటన్ పేరుతో కార్మికులను, టేకేదారులను దోపిడీ చేస్తుందని ఆరోపించారు.బీడీ కార్మికుల సం ఖ్యకు తగ్గట్టుగా పీఎఫ్ ఖాతాలు ఇవ్వడం లేదన్నారు. వెంటనే పనిదినాలు పెంచాలని, నాణ్యమైన తునికాకు, పొగాకు అందివ్వాలని, పిఎఫ్ ఖాతాలు పెంచాలని చాటన్ పేరుతో చేస్తున్న దోపిడీని ఆపివేయాలని డిమాండ్ చేశారు. దిగివచ్చిన యాజమాన్యం, తక్షణమే పనిదినాలను పెంచుతామని, వీలైనంత త్వరగా పూర్తిస్థాయిలో చర్చలు జరిపి అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శులు బి.మల్లేష్, డి.కిషన్, జిల్లా కోశాధికారి పి.సాయిరెడ్డి, జిల్లా నాయకులుబి.మురళి, కిరణ్, రవికుమార్, కే.గణేష్, ఎం.సాయిబాబా, కళావతి, సౌం దర్య, లక్ష్మి, గంగామణి, రాధిక తదితరులు వందలాది మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ సినిమాలో నటించడం నాఅదృష్టం

దమ్మపేటలో సందడి చేసిన ప్రముఖ సినీ ఆర్టిస్ట్ సుబ్బరాయ శర్మ

అన్నయ్య సినిమాలో కలెక్టర్ పాత్రకు ప్రత్యేక గుర్తింపు


మాయలోడు, వినోదం సినిమాలతో హాస్యనటుడుగా గుర్తింపు

తన సినీ ప్రస్థానం గురించి మీడియాతో చిట్ చాట్



**దమ్మపేట, ఆగష్టు 7(నినాదం):** మాతృదేవోభవ సినిమాతో తనకు ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని ప్రముఖ సినీ హాస్య నటుడు ఉప్పలూరి సుబ్బరాయ శర్మ గురువారం తమ మధుర క్షణాలను మీడియాతో పంచుకున్నారు. మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న తన సోదరుడైన విశ్రాంత ఉపాధ్యాయుడు సదాశివరావు నివాసానికి వచ్చిన ఆయన గురువారం స్థానిక విలేకరులతో తన సినీ ప్రస్థానం గురించి అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తన మొదటి సినిమా ఆనాటి ప్రముఖ దర్శకుడు జంధ్యాల దర్శకత్వంలో శ్రీవారికి ప్రేమలేఖ చిత్రంలో మొట్టమొదటిసారిగా నటించే అవకాశం దక్కిందని అప్పటి నుండి మొన్నటి హరిహర వీరమల్లు వరకు దాదాపు 250 పైగా చిత్రాల్లో నటించానని ఆ దేవుడి మరియు ప్రేక్షకుల దయవల్ల ఈరోజు నేను ఈ స్థితి లో ఉన్నానని తెలిపారు ముఖ్యంగా గతంలో నేను నటించిన మాతృదేవోభవ సినిమాలో సన్నివేశాలకు గాను తమకెంతో పేరు వచ్చిందని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సినిమాతో నిజ జీవితంలో తనకు ఎదురైన సంఘటనను గుర్తు చేస్తూ తాను అలహాబాద్ వెళ్ళినప్పుడు అక్కడికి కొంతమంది తెలుగు టూరిస్టులు వచ్చి నన్ను గుర్తించారని వారిలో ఒక పెద్దాయన నా వద్దకు వచ్చిన నాకాళ్లకు నమ స్కరించి మాతృదేవోభవ సినిమాలో లాగా నిజ జీవితం లో కూడా నీవు ఇతరుల కోసం కూడా సహాయ పడాలని నన్ను దీవించడం నాజీవితంలో మర్చి పోలేని సంఘటనని భావోద్వేగానికి లోనయ్యారు. తెలుగు ప్రముఖ దర్శకుల అందరి దగ్గర పనిచేసే అవకాశం లభించడం పట్ల తెలుగు సినీ కళామతల్లికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు. హాస్యం అపహాస్యం అయ్యే ఈ పరిస్థితుల్లో మరల పూర్వ సినిమాలలో లాగా హాస్యం వచ్చేలా సినిమాలు రావాలని ఆయన కోరుకున్నారు. ముఖ్యంగా కుటుంబ చిత్రాలకు పేరుగాంచిన ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వం లో పనిచేసిన వినోదం, మాయలోడులో సినిమా లో నటించినఅద్భుతమైన కామెడీ సన్నివేశాలలో తమకు మంచి పేరు వచ్చిందని ఈ చిత్రలతో సుబ్బరాయ శర్మ హాస్యంలో పేరుగాంచిన వాడు అని ప్రముఖ దర్శకులు ప్రశంసించడం నాకెంతో ఆనందం అనిపించిందని ఆయన తెలిపారు.

### జంధ్యాల దర్శకత్వం వహించక ముందే మేము మంచి స్నేహితులం..



జంధ్యాల సినీ దర్శకత్వం వహించక ముందే తాము ఇరువురం స్నేహితులమని ఆరోజులలో జంధ్యాల రచించిన జీవనజ్యోతి అనే నాటకానికి తనే దర్శకత్వం వహించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే సినిమాలు లేని ఖాళీ సమయంలో షార్ట్ ఫిలిమ్స్,నాటకాల రచన చేస్తూ బుల్లి తెరపై సీరియల్స్‌లో నటిస్తున్నానని ఈ క్రమంలో ఆయన నటిస్తున్న రంగులరాట్నం సీరియల్ పూర్తి దశకు చేరుకుందని తెలిపారు. తన సొంత మహతి క్రియేషన్స్‌లో రెండు షార్ట్ ఫిలిమ్స్ లో నిర్మించానని అందులో ఒకటి తాను స్వయంగా అనుభవించిన కొన్ని సంఘటనలు గురించి తీశానని ఆ కథలో తాను అమెరికాకు కుమారుడి వద్దకు వెళ్ళినప్పుడు ఇక్కడ వాతావరణానికి అలవాటు పడిన ఒక వ్యక్తి అక్కడ ఎలా ఉంటాడో అతను ఒంటరితనం ఎలా అనుభవించాడనేది ముఖ్య సారాంశం గా తీసుకొని ఇక్కడ వాతావరణానికి అక్కడ వాతావరణంనికి గల వ్యత్యాసాలను తెలిపే విధంగా షార్ట్ ఫిలిం నిర్మించానని అక్కడ వ్యక్తిగత బాంధవ్యాలకు పలకరింపులు ఉండవని ఆ ప్రదేశం ఊసలు లేని జైలులా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఒక్క సినిమా మినహా అన్నింట్లో నటించా..

ప్రపంచ సినీ చరిత్రలోనే తెలుగు సినిమా సత్తాచాటిన ఆస్కార్అవార్డు గ్రహీత దర్శక ధీరుడుగా పేరుగాంచిన మన తెలుగు తేజం ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో దాదాపుగా ఒక్క సినిమా మినహా అన్ని చిత్రాల్లో నటించచానని ఆయనతో నటించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గతంలో లాగా తెలుగు కుటుంబ కథా సినిమాలు మరల పునరావృతం అవుతున్నాయని ఇది తెలుగు సినీచరిత్రకు శుభా సూచికమని మరలా సాంప్రదాయ సకుటుంబ చిత్రాలు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తనదైన శైలిలో హాస్యం పండిస్తూ విలేకరులను కడుపుబ్బ నవ్వించారు.
మెగాస్టార్ చిరంజీవితో మూడు సినిమాలు చేశానని అందులో అన్నయ్య చిత్రంలో కలెక్టర్ పాత్ర కోసం తనను ఎంచుకోవడం పట్ల చిరంజీవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

### సుబ్బరాయ శర్మను సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు

ప్రముఖ తెలుగు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సుబ్బరాయ శర్మ తన సోదరుడైన విశ్రాంత ఉపాధ్యాయుడు సదాశివరావు నివాసానికి విచ్చేసిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక మాజీ వైస్ ఎంపీపీ, దారా మరికార్జున రావు సుబ్బరాయ శర్మానం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లా డుతూ తమ గురు సమానులైన సదాశివరావుతో ఉన్న అనుబంధం వల్ల ఈరోజు మన ప్రాంతానికి సినీ పరిశ్రమలోనే హాస్యానికి పేరుగాంచిన సుబ్బరాయ శర్మ విచ్చేయడం ఆయనను శాలువాతో సత్కరించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అంతేకాకుండా ఆయన ఆశయానికే కాకుండా కొన్ని చిత్రాల్లో మగవారికి కూడా కంటతడి పెట్టించేలా అత్యంత క్లిష్టమైన పాత్రలు పోషించారని ఇంతటి మహానటుడు జీవితకాలం నటిస్తూ తెలుగు సినీ ప్రేక్షకులను ఆనందింప చేయాలని ఆయన మనసారా కోరుకున్నట్లుగా తెలిపారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు



### అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తా

### వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ

### మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు

### నేత కళాకారులకు అండగా నిలుస్తామన్న లోకేశ్

**మంగళగిరి,ఆగస్ట్7(నినాదం):** భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు- చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు- రుణాలు ఇచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం. చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు- ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ది కలుగుతుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటు-చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటు-చేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటు-చేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు-, ఆర్థికసాయం అందజేయడం జరిగింది. యువ గళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటు-న్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు- డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటు-ంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం. నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు- విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. త్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటు-చేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పోరేషన్ ఏర్పాటు-చేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సీఎం సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నానని లోకేశ్ వివరించారు. ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు , మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్ అన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జోవో వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్ధిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు. చంద్రబాబు సహకారంతో 31 కమ్యూనిటీ-హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటు-చేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబు గారికి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య గారిని పద్మశాలీ కార్పోరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎంఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని పద్మశాలీలకు తెలియజేస్తున్నానని అన్నారు. చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు-చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీ-డీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీ-డీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

### గవర్నర్ నజీబ్‌ను కలిసిన వైకాపా నేతలు

### కడప జిల్లా ఘటనలు వివరించామన్న బొత్స



**విజయవాడ,ఆగస్ట్7(నినాదం):**కడప జిల్లాలో రెండు జడ్పీటీ-సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు-న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్టు-ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ-సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందుకు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

# పులివెందుల రౌడీయిజం పెరిగింది



**అమరావతి,ఆగస్ట్7 (నినాదం):** పులివెందుల ప్రజలు రౌడీయిజం మాకు వద్దని కూటమి ప్రభుత్వం వైపు నడుస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించామన్నారు. బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నేతలు పవన్ అనే యువకుడిని దారుణంగా కొట్టారు.. గతంలో కూడా డాక్టర్ సుధాకర్, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు అని ఆరోపించారు. దాడి చేసినా వైసీపీ నేతలు అనిల్ రెడ్డి, జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దాకున్నారు.. భూమన ఇంట్లో ఉంటే వారిని పోలీసులు అరెస్టు చేశారు అని మంత్రి అనగాని పేర్కొన్నారు. అయితే, దళితులపై వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూమన అనుచరులు ప్రజలపై దాడులు చేస్తున్నారు.. ఒక దళిత యువకుడ్ని బంధించి కొట్టారు.. పవన్ ఏం అయ్యాడో.. ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి ఏర్పడింది.. పవన్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు అని చెప్పుకొచ్చాడు.

## రొయ్యల ప్రాసెసింగ్

# యూనిట్లలో భద్రతా చర్యలు

### బాలకార్మికులు లేకుండా పర్యవేక్షణ

### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**ఏలూరు,ఆగస్ట్7(నినాదం):**
రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో ఎటువంటి బాల కార్మికులు పనిచేయకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలోని ఆక్వాకల్చర్ యూనిట్స్ కి సంబంధించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ-సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రీ ప్రాసెసింగ్,ప్రాసెసింగ్ యూనిట్ లో కార్మిక శాఖ సంక్షేమానికి సంబంధించి, మత్స్యకార సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ, పరిశ్రమ శాఖ, ఎంపెడ్ శాఖలకు సంబంధించిన చట్టాల అమలు ఏ విధముగా జరుగుచున్నాయో పరిశీలించవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో బాల కార్మికులు లేకుండా చూడాలని అదేవిధంగా మహిళా కార్మికుల పనికి సంబంధించి సంక్షేమ నిబంధనల అమలు చట్టప్రకారం జరగాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికుల పిల్లలు బడి బయట ఉన్నట్లు- గుర్తించినట్లయితే వారిని పాఠశాలలో నమోదు చేయించి తగిన విద్యా వసతులు కల్పించాలని డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా రైతులకు చేపల మరియు రొయ్యల సాగులో నిషేధిత యాంటీ- బయోటిక్స్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు-చేయాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్, కమిటీ- నోడల్ అధికారి పి. శ్రీనివాస్, సంయుక్త కార్మిక కమిషనర్ ఏ.రాణి జిల్లా మత్స్యశాఖ అధికారి బి.నరసయ్య జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు , కాలుష్య నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు మరియు కర్మాగారాలు, ఎంపెడ్ శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు హాజరయ్యారు.

# కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన చేనేత

### -డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,ఆగస్ట్7(నినాదం):**
చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్య్ర ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ది చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

# ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

### -తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం

**అమరావతి,ఆగస్ట్7(నినాదం):**
తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు- తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదనీ, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

# దళిత యువకుడిపై దాడి కేసు

**తిరుపతి, ఆగస్ట్ 7(నినాదం):**
తిరుపతిలో దళిత యువకుడు పవన్‌పై దాడి చేసిన వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులను అదుపులోకి తీసుకున్నట్టు- తిరుపతి ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. తిరుపతిలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. అనిల్‌రెడ్డి భూమన కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా 'ఎస్‌వీపీ బైక్ రైడర్స్ అండ్ రెంటల్స్' పేరుతో కార్యాలయం ఉంది. ఇక్కడ పవన్ అనే యువకుడు బైక్ రెంట్‌కు తీసుకుని కొంతకాలంగా అద్దె చెల్లించడం లేదు. బైక్ తిరిగి ఇవ్వలేదు. పవన్ కోసం గాలిస్తుండగా తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద అనిల్‌కు తారసపడ్డాడు. అక్కడి నుంచి పవన్‌ను అనిల్‌రెడ్డి, జగ్గారెడ్డి అలియాస్ జగదీష్, దినేశ్‌లు ఎస్‌వీపీ రెంటల్స్ కార్యాలయానికి తీసుకొచ్చి చితకబాదారు. దాడి చేస్తుండగా తీసిన వీడియోలను పవన్ తండ్రికి పంపించారు.

# చేనేతలకు పెద్దపీట వేసిన చంద్రబాబు

### హామీ మేరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్


### మంగళగిరి సభలో మంత్రి సవిత



**మంగళగిరి,ఆగస్ట్7(నినాదం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు పెద్దపీట వేయటంతో 2014-2019 కాలంలో చేనేతలకు స్వర్ణయుగంగా గడించిందని మంత్రి సవిత అన్నారు. నందమూరి తారక రామారావు నుంచే చేనేతలను తెలుగు దేశం పార్టీ అక్కున చేర్చుకుందన్నారు. కానీ 2019-2024 మధ్యలో గత ప్రభుత్వం చేనేతల సంక్షేమానని పట్టించుకోకుండా రోడ్డున పడవేయటంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారని, చాలా మంది అత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఎర్పడిన వెంటనే చేనేతలను అక్కున చేర్చుకున్నారన్నారు. చేనేతల కుటుంబాలు ఎంతో కష్ట జీవులని, నూలు పోగులకు వస్త్రాలుగా తయారు చేసి మనుషుల మానాన్ని కాపాడుతున్నారన్నారని వారికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ నిరంతరం సూచనలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్ధిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు-, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు- ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాల కోసం ప్రతి నెల ఎగ్జిబిషన్లు, కార్పోరేట్ సంస్థలతో ఎంవోయులు ఏర్పాటు- చేస్తున్నామని, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు, చేనేత క్లస్టర్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల ద్వారాను చేనేత కుటుంబాలు లబ్ధి పొందుతున్నా యన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రోజు కేవలం ఒక వృత్తి ని మాత్రమే కాదు- మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని, గౌరవించుకుంటున్నామన్నారు. నూలు పోగు ద్వారా మనిషి ఆత్మ గౌరవాన్ని పెంచి, శతాబ్దాలుగా మనిషికి నాగరికత ను నేర్పిన మన నేతన్నలను గౌరవనిచ్చుకునే గొప్ప అవకాశం ఇది అన్నారు . 1905 లో స్వతంత్ర ఉద్యమం లో భాగంగా జరిగిన స్వదేశీ ఉద్యమం జ్ఞాపకార్ధంగా మనం ఇవాళ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటు-న్నామన్నారు. చేనేత వృత్తి మన పూర్వీకుల నుండి మనకు లభించిన గొప్ప వారసత్వ సంపద అని ముఖ్యంగా గుంటూరు జిల్లాలో మొత్తం 3200 చేనేత కార్మికులు ఉన్నారని, ఇందులో 2460 మంది మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. మన మంగళగిరిలో తయారయ్యే చీరలు, జరీ చీరలు, బెడ్ షీట్ లు, ధోతిలు, లుంగీ లు వంటి ఎన్నో వస్త్రాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, మంగళగిరి చీరలకు జీఐ ట్యాగ్ కూడా లభించిందని, ఇది మన నేతన్నలకు దేశం ఇచ్చిన గౌరవం అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 2023 లో ఓన్ డిస్ట్రిక్ ఒన్ ప్రోడక్ట్ కింద ప్రత్యేక పురస్కారం కూడా లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 - జీరో ప్రావర్టీ కార్యక్రమం లో భాగంగా మంగళగిరి నియోజకవర్గం లో దాదాపు 1330 చేనేత బంగారు కుటు-ంబాలు గా దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. వారికి విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఉపాధి అవకాశాలు అందించటానికి మార్గదర్శులు ముందుకొచ్చారని, ఈ కార్యక్రమం కేవలం పేదరిక నిర్మూలనకు మాత్రమే కాకుండా ప్రతి మనిషి, ముఖ్యంగా మన నేతన్నలు ఆత్మ గౌరవం తో, ఆత్మ నిర్భరతతో జీవించేందుకు ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. మన ముఖ్యమంత్రి గారి నాయకత్వం లో అందరి సహకారంతో చేనేత పరిశ్రమను ఇంకా బలోపేతం చెయ్యాలని, ప్రతి నేతన్న కుటుంబం బంగారు కుటుంబంలా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. జాతీయ చేనేత దినోత్సవానికి మంగళగిరికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ- మరియు ఆర్టీజీఎస్ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, చేనేత మరియు జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు రేంజి డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు పంచుమూర్తి అనురాధ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేనేత మరియు జౌళి శాఖ సలహాదారు సుచిత్ర ఎల్లా ,రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఛైర్మన్ నందనం అబద్ధయ్య స్వాగతం పలికారు. వీవర్ శాల వద్ద ఏర్పాటు- చేసిన చేనేత స్టాల్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, వీవర్ శాలలో చేనేత కార్మికులతో ముఖాముఖి గా సమావేశం అయ్యారు.

# దళిత యువకుడి కిడ్నాప్ చిత్రహింసలు

### భూమన అనుచరులుగా గుర్తించిన పోలీసులు



**తిరుపతి,ఆగస్ట్7(నినాదం):** తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. సెటిల్‌మెంట్లతో ప్రజలను భయపెడుతున్నారు. కార్ డెకార్స్‌కు సంబంధించిన దుకాణం తనకు ఇవ్వాలంటూ భూమన ప్రధాన అనుచరుడు చైతన్య యాదవ్.. ఓ వ్యక్తిపై దాడికి దిగిన ఘటన మరువక ముందే మరో దారుణం వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి.. తిరుపతి లోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే దళిత యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. గిరిజన యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు వీడియో తీశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు. తిరుపతిలో దాడికి పాల్పడిన వారిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను కూడా వదిలేది లేదు. వైకాపా రాక్షస మనస్తత్వానికి ఈ దాడులే నిదర్శనం. దాడి చేసిన వారి పరామర్శకు పులివెందుల ఎమ్మెల్యే వెళ్తారా?' అని హోం మంత్రి అన్నారు.తిరుపతిలో గిరిజన యువకుడిపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల దాడి ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. డ్రైవర్ పవన్ కుమార్‌పై దాడి వీడియో వైరల్‌గా మారడంతో లోతైన విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రంగంలోకి దిగిన పోలీసులు.. కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డి సమక్షంలో, వారి కార్యాలయంలోనే ఈ దాడి జరిగినట్లు భావిస్తున్నారు. బాధితుడు పవన్ తండ్రి నీలం జయరాజు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిగా ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఘటనలో ఇద్దరు ముగ్గురు పాల్గొన్నారని అధికారులు నిర్ధారించినట్లు-తెలుస్తోంది. ఇప్పటికే జగ్గారెడ్డి అనే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, వీరిని మధ్యాహ్నం లోగా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.దళిత డ్రైవర్‌పై దాడి చేసిన అనిల్ రెడ్డితో పాటు-దాడిలో అభియన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఇతరుల పాత్రపైనా కూడా అధికారులు విచారణ చేస్తున్నారు. హింసిస్తూ వీడియోలు తీయడమే కాకుండా వాటిని ఎవరెవరికి పంపారనే అంశంపైనా విచారణ జరుపుతున్నారు. పవన్ కుమార్‌ను ఏ కారణంతో దాడి చేశారు?దళిత యువకుడిని ఇంత పాశవికంగా హింసించడానికి గల కారణాలు ఏంటి అనే కోణంలోను దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తును పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు ఘటనలో కారకులైన అందరిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

సంపాదకీయం

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం.
ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండి గింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది.

**సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి.**

అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారత దేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాధన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం



**వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం**
**ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**
**స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం**

భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని,ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడిరది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బ తింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతి పోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్దమే. భారత్ కూడా సిద్దమే అని మోడీ స్పష్టం చేశారు.



## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**
**కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**

భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు



ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకోకూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

# అష్టలక్ష్మల ఆరాధనోత్సవాలు వరలక్ష్మి వ్రతం !

**(08 ఆగష్టు "వరలక్ష్మి వ్రత పర్వదినం" సందర్భంగా)**



శ్రావణ శుక్ల పక్షంలో చివరి శుక్రవారం, అనగా 08 ఆగష్టు 2025 పుణ్య గడియల్లో "వరలక్ష్మి వ్రతం" ఆచరించడం హిందూ సమాజానికి సాంప్రదాయంగా వస్తున్నది. శ్రావణ పూర్ణిమ, రక్షాబంధన్ పర్వదినానికి ముందు వరలక్ష్మి వ్రతం వస్తుంది. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, యూపీ రాష్ట్రాల్లో విస్తృతంగా శ్రావణ శుక్రవారం (జూలై-ఆగష్టు) వరలక్ష్మి వ్రతం నిర్వహించుకోవడం సదాచారంగా వస్తున్నది. లక్ష్మి దేవికి నివాళిగా వివాహిత స్త్రీల ఈ పర్వదినం సందర్భంగా ఉపవాసం ఉంటూ, వారి భర్తతో పాటు కుటుంబ సభ్యుల శ్రేయస్సు, సంక్షేమాల కోసం వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తారు. 'వర' అంటే లక్ష్మి దేవి తన భక్తులకు ప్రసాదించే వరాలు అని అర్థం చేసుకోవాలి. విష్ణువు సహధర్మచారిణిగా, వరలక్ష్మి మహాలక్ష్మి దేవి యొక్క ప్రతి రూపంగా కొలుచుకుంటారు. "వరాలను ప్రసాదించే లక్ష్మీ దేవత"ను వరలక్ష్మిగా కొలుచుకుంటున్నాం.

వరలక్ష్మి వ్రత విధాన క్రమం:

వివాహిత మహిళలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్షలు పాటిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో మహాలక్ష్మి పూజలు చేసుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, ముంగిట ముగ్గులు వేసి, కలశాలతో అలంకరించి, చందనం పూసి వరలక్ష్మి వ్రత పూజకు సిద్ధం అవుతారు. ముడి బియ్యం, నాణేలు, పసుపు, మామిడి ఆకులను కలశ కుండ నింపడానికి ఉపయోగించి, కొబ్బరి కాయను అమర్చి, ఆపై 'స్వస్తిక్' చిహ్నం గీస్తారు. మండప ఏర్పాటు, కలశ స్థాపన, అమ్మ వారి ప్రతిష్టాపన, పూజా సామాగ్రి సిద్ధం, ఐదు లేదా తొమ్మిది పోగులతో తోరాలను సిద్ధం చేసుకున్న తర్వాత పూజ విధానం ప్రారంభించాలి. వరలక్ష్మి వ్రత పూజా క్రమంలో పుణ్యాహవచనం, కలశ పూజ, వరలక్ష్మి అస్టోత్తర శత నామావళి, తోరాల పూజ, నైవేద్యం, కథా శ్రవణం, మంగళ హారతి, ప్రదక్షిణలు ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుసుకోవాలి. గణేశుడి పూజ, శ్లోకాల పఠనం, హారతి ఇవ్వడం, దేవతలకు తీపి పదార్థాలను సమర్పించడంతో పూజ కొనసాగుతుంది. మహిళలు తమ చేతులకు కంకణం కట్టుకొని బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఉడికించిన చిక్కుళ్లు, పొంగల్, బెల్లంతో చేసిన తీపిని పంపిణీ చేస్తారు. వరలక్ష్మి వ్రతం ఆచరించడం వల్ల శాంతి, శ్రేయస్సు, ఆర్థిక పరిపుష్టి లభిస్తాయనా నమ్ముతారు.

అష్టలక్ష్మిల దివ్య దీవెనలు:

వరలక్ష్మి దేవతను పూజించడం అంటే సంపద (శ్రీ లేదా ధనం), భూమి (భూమి), విద్య (సరస్వతి), ప్రేమ (ప్రీతి), కీర్తి (కీర్తి ప్రతిష్టలు), శాంతి (ప్రశాంతత), ఆనందం (తుష్టి), బలం (పుష్టి) అను ఎనిమిది దేవతలైన 'అష్టలక్ష్మి'లను భక్తితో పూజించడం జరుగుతుంది. వరలక్ష్మి వ్రత ఫలితంగా ధనం, ధాన్యం, ఆరోగ్యం, సంపద, దీర్ఘాయువు, ధైర్యం, ఋణ విముక్తి జరుగుతాయని మన మహిళల ప్రగాఢ నమ్మకం.

వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి లక్ష్మీ దేవి అనుగ్రహంతో అష్ట ఐశ్వర్యాలు, భోగభాగ్యాలు పొందాలని కోరుకుందాం, పూజను పవిత్ర భావనలతో నిర్వహించుతుందాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల


### నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహారణ సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక

సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు-సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

## మునుపటి అనుభవంతో భవిష్యత్‌కు మార్గం

(ఆధ్యాత్మిక చింతన)

తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.



# రోజూ పచ్చి కొబ్బరిని తింటే ఎన్నో లాభాలు

**పచ్చి కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో ఉదయం టిఫిన్‌లోకి చట్నీ చేస్తారు. కూరల్లోనూ పచ్చి కొబ్బరి వేస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పచ్చి కొబ్బరిలో అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పచ్చి కొబ్బరిలో ఉంటాయి. పచ్చి కొబ్బరిని తింటే పలు వ్యాధులు నయం కూడా అవుతాయని అంటున్నారు. పచ్చి కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో మాంగనీస్, కాపర్, సెలీనియం, ఐరన్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి.**



### ఎముకల ఆరోగ్యానికి..

పచ్చి కొబ్బరిలో ఉండే మాంగనీస్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే పిండి పదార్థాలు, ప్రోటీన్లను జీర్ణం చేయడంలో శరీరానికి సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఉంటాయి. వీటిని లివర్ నేరుగా గ్రహిస్తుంది. దీంతో శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శారీరక శ్రమ చేసే వారికి, వ్యాయామం చేసేవారికి శక్తి వెంటనే లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ ఉత్సాహంగా పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ కొబ్బరిని తింటే మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది.

### జీర్ణ వ్యవస్థకు..



పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పచ్చి కొబ్బరిలో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో మోనో లారిన్ అనే సమ్మేళనంగా మారు తుంది. మోనో లారిన్ యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

### బరువు తగ్గేందుకు..



అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఈ కొబ్బరి లో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు థర్మో జెనెసిస్ అనే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చయి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలని చూ స్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీన్ని తింటే చర్మం ఆరోగ్యంగా ఉం టుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారు తాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పచ్చి కొబ్బరిని రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# శ్రావణం శుభ శోభితం...

## మాసమంతా మహిళలకు సౌభాగ్య ప్రదం - నేడు ముత్తైదువల 'వరలక్ష్మీ వ్రతం'



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ముత్తయిదువలు వరలక్ష్మి వ్రతాన్ని జరపుకుంటారు. మాంగళ్య బలం, అష్టైశ్వర్యాలు, సంతానాభివృద్ధి జరగాలని మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తుంది. నాటి నుంచి ప్రతి ఏటా క్రమం తప్ప కుండా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని మహి ళలు జరుపుకొంటూ వస్తున్నారు. లక్ష్మీదే వి ప్రతిమతో పూజ గదిలో వ్రత కల్పాన్ని పటిస్తూ వ్రతాన్ని జరుపుతారు. ఆ రోజు కన్నెవడికిన దారాన్ని మూరెడు పొడవుతో తొమ్మిది వరు సలు పోస్తారు. దానికి పట్టు పోగు పెడతా రు. వరలక్ష్మీ అమ్మవారి కథ వింటూ తొమ్మిది ముడులు వేస్తారు. దేవుడి మండపం తీసే సమయంలో తొమ్మిది మూరల దండను కుడిచేతిలో ధరిస్తారు.



### వరలక్ష్మి వ్రతం కథ..


పూర్వం చారుమతి అనే పుణ్యవతి తల్లిదండ్రులను, అత్త మామలను సేవిస్తూ భర్త పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ వినయ విధేయతలతో ఉండేది. చారుమతి కలలో ఒక రోజు వరలక్ష్మీ అమ్మవారు కనిపించి నీవు శ్రావణ పౌర్ణమి ముందు శుక్రవారం నన్ను పూజిస్తే అష్టైశ్వర్యాలు పొందుతావని చెప్పి అదృశ్యమయింది. ఆ రోజు కోసం ఎదురు చూసింది. శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తుంది. ప్రత్యేక మండపంలో దేవత ప్రతిమను ఉంచి బ్రాహ్మణునిచే వ్రతం జరిపిస్తుంది. అనంతరం కొద్ది రోజుల్లోనే చారుమతికి మాంగళ్య బలం, అష్టైశ్వర్యాలు, సంతానాభివృద్ధి సిద్దిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

### పూజ చేసే విధానం..

శ్రీ సూక్త మంత్రాలతో కానీ, లక్ష్మి సహస్ర నామాలతో కానీ, లక్ష్మి అష్టోత్తర శతనామాలతో గానీ, లక్ష్మి దండకం లేదా స్తుతిలో కానీ లక్ష్మీదేవిని అర్చించాలి. లక్ష్మీదేవిని పూజించే రోజున ఇంటిని శుభ్రంగా కడిగి తుడిచి ఇంటి మధ్యలో ధాన్యాన్ని రాశిగా పోసి దాని మీద తెల్లని వస్త్రాన్ని కప్పి ఆ వస్త్రం మీద లక్ష్మీని ఉంచి ఆమెకు ఇష్టమైన తెల్లని పూలు, గంధం వస్త్రాలు సమర్పిస్తూ పూజ చేయాలి. ఇలా ప్రతి మహిళ భక్తి శ్రద్దలతో శ్రావణ మాసంలో వరలక్ష్మివ్రతం జరుపుకుంటారు.



# మద్దూర్ వడ



**కావలసిన పదార్థాలు:**

మైదా: కప్పు
బియ్యప్పిండి: కప్పు
బొంబాయి రవ్వ: అరకప్పు
ఉల్లిగడ్డలు: అయిదారు
పచ్చిమిరపకాయలు: అయిదారు
కరివేపాకు: మూడు నాలుగు రెబ్బలు
అల్లం: అంగుళం ముక్క
ఇంగువ: చిటికెడు
నువ్వులు: రెండు స్పూన్లు
ఉప్పు: కావలసినంత

**తయారీ విధానం:**

ముందుగా మైదా, బియ్యప్పిండి, బొంబాయి రవ్వలను కలిపి పక్కన పెట్టుకోవాలి. ఉల్లిగడ్డలు పచ్చి మిరపకాయల్ని సన్నగా తరగాలి. అల్లాన్ని తురిమి ఉంచుకోవాలి. ఒక గిన్నెలోకి ఉల్లిగడ్డ ముక్కల్ని తీసుకొని అందులోనే తరిగిన పచ్చిమిరపకాయలు, కరివేపాకు, అల్లం తురుము, ఇంగువ, నువ్వులు, ఉప్పు వేసి బాగా కలిపి పక్కకు పెట్టాలి. అలా ఒక 20 నిమిషాలు వదిలేయాలి. అప్పుడు ఆ ఉల్లిగడ్డ ముక్కల నుంచి కొద్దిగా నీరు వస్తుంది. ఇందులో ఇందాక కలిపి పెట్టుకున్న రవ్వ పిండి మిశ్రమాన్ని వేసి తిరగకలపాలి. దీంతో వడలు చేసుకోగలిగేలా కాస్త గట్టి పిండి మిశ్రమం తయారవుతుంది. ఒక వేళ మరీ పొడిగా అనిపిస్తే కొద్దిగా నీళ్లు చల్లుకోవచ్చు. ఇప్పుడు ఆ పిండిని గుండ్రటి చిన్న చిన్న ఉండలుగా చేసుకుని అరచేతిలో పెట్టి వడల్లా వత్తాలి. వీటిని నూనెలో వేసి బాగా కాలాక తీస్తే కర్ణాటక స్పెషల్ మద్దూర్ వడ రెడీ అయినట్టే!

# గోరు చిక్కుడుతో కొలెస్ట్రాల్ మాయం

మార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. ఈ క్రమంలోనే ఎవరి స్థోమత, అభిరుచికి తగినట్లు వారు ఆయా కూరగాయలను కొని తెచ్చి రోజూ వండుకుని తింటుంటారు. అయితే టమాటా వంటి కూరగాయలను మనం ఎక్కువగా తింటాం. కానీ కొన్ని రకాల కూరగా యలను మాత్రం చాలా మంది మరిచిపోతుంటారు. వాస్తవానికి అలాంటి కూరగాయలు మనకు ఆరోగ్య పరంగా ఎంతగానో మేలు చేస్తాయి. అలాంటి కూరగాయల్లో గోరు చిక్కుడు కూడా ఒకటి. గోరు చిక్కుడు కాయలు మనకు సంవత్సరం పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ కాయలతో వేపుడు చేసి తింటే రుచి అదిరిపోతుంది. కొందరు వీటితో కూర చేసుకుని కూడా తింటారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం గోరు చిక్కుడు కాయలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

గోరు చిక్కుడు కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కాయలు జీర్ణ వ్యవ్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గోరు చిక్కుడు కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది షుగర్ తగ్గేందుకు సహాయం చేస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటి వల్ల షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

### గుండె పనితీరుకు..

గోరు చిక్కుడు కాయల్లో ఉండే ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. ఈ కాయల్లో అధికంగా ఉండే పొటాషియం, ఫోలేట్ బీపీని నియంత్రించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయలను తింటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే గుండె పనితీరు మెరుగు పడుతుంది. గోరు చిక్కుడు కాయల్లో అధికంగా ఉండే ఫైబర్ బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. ఈ కాయల్లో ప్రోటీన్లు ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు తరచూ ఈ కాయలను తింటే మేలు జరుగుతుంది.

### ఎముకల దృఢత్వానికి..



గోరు చిక్కుడు కాయల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ముఖ్యంగా విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటే మేలు జరుగుతుంది. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. గోరు చిక్కుడు కాయలను తింటే వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకో వచ్చు. ఈ కాయల్లో అధికంగా ఉండే విటమిన్ కె సైతం ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గర్భిణీలకు ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫోలిక్ యాసిడ్ గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. దీంతో పిల్లలకు పుట్టిన వెంటనే లోపాలు రాకుండా ఉంటాయి.







# ఉద్యోగులకు టీసీఎస్ తీపి కబురు..

## 80 శాతం ఉద్యోగుల వేతనాలు పెంపు

పెద్ద ఎత్తున ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించి షాకిచ్చిన భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇప్పుడు తీపి కబురు చెప్పింది. దాదాపు 80 శాతం ఉద్యోగుల వేతనాలను పెంచుతున్నట్లు తెలిపింది. టీసీఎస్ తాజా నిర్ణయంతో జూనియర్, మధ్య స్థాయి (సీ3ఏ గ్రేడ్ వరకు) ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. సెప్టెంబర్ 1 నుంచి వేతన పెంపులను అమలు చేయనున్నట్టు ఉద్యోగులకు పంపిన ఈ మెయిల్‌లో టీసీఎస్ సీహెచ్‌ఆర్‌వో మిలింద్ లక్కడ్ తెలిపారు. కాగా, ఇటీవలే టీసీఎస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. లేఆఫ్స్ ప్రకటన వేళ కంపెనీ జీతాల పెంపు నిర్ణయం ఉద్యోగులకు ఊరటనిచ్చే అంశమనే చెప్పాలి.

# ఎల్ఐసీ లాభం రూ.10,987 కోట్లు




ముంబయి: ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన 5 శాతం వృద్ధితో రూ.10,987 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. సమీక్షా త్రైమాసికంలో నికర ప్రీమియంల ఆదాయం 5 శాతం వృద్ధితో రూ.1.19 లక్షల కోట్లుగా నమోదైంది. వ్యక్తిగత, బిజినెస్ ప్రీమియంల పెరుగుదల కారణంగా ప్రీమియం వసూళ్లు పెరిగాయి. ఐఆర్‌డీఏఐ డేటా ప్రకారం.. తొలి ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 63.51 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. సమీక్షా త్రైమాసికంలో వ్యక్తిగత ప్రీమియం ఆదాయం 6 శాతం వృద్ధితో రూ.71,474 కోట్లుగా నమోదైంది. గ్రూప్ ప్రీమియం ఆదాయం 2.46 శాతం పెరిగి రూ.47,726 కోట్లుగా నమోదైనట్లు ఎల్ఐసీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. క్యూ1లో కొత్త పాలసీల విక్రయాలు గతేడాదితో పోలిస్తే 14.75 శాతం క్షీణించాయి. ఈసారి 30.39 లక్షల పాలసీలను విక్రయించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికం నాటికి ఎల్ఐసీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ మొత్తం 6 శాతం వృద్ధితో రూ.57.05 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ తీసుకొచ్చిన బీమా సఖి యోజన కింద జూన్ 30 నాటికి 1.99 లక్షల మంది మహిళా ఏజెంట్లను నియమించినట్టు ఎల్ఐసీ ఎండీ, సీఈఓ దొరైస్వామి ఈ సందర్భంగా వెల్లడించారు. ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్ఈలో ఎల్ఐసీ షేరు విలువ స్వల్పంగా క్షీణించి రూ.886 వద్ద ముగిసింది.

## వరుసగా ఐదో ఏడాదీ..

# జీతం తీసుకోని ముకేశ్ అంబానీ



ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 2025 ఆర్థిక సంవత్సరంలోనూ జీతం తీసుకోలేదు తాజాగా సంస్థ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇలా ముకేశ్ అంబానీ జీతం తీసుకోకపోవడం వరుసగా ఇది ఐదో ఏడాది కావడం విశేషం. కరోనా, ఆర్థిక రంగం ఢీలా పడటంతో 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ముకేశ్ అంబానీ జీతం తీసుకోకుండా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అయితే అంతకుముందు మాత్రం 2008-09 నుంచి 2019-20 వరకు ఏటా రూ.15 కోట్లు తీసుకుంటూ వచ్చారు. కానీ కరోనా నేపథ్యంలో 2020-21 నుంచి జీతాన్ని తీసుకోబోనని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికీ అదే నిర్ణయానికి కట్టుబడి వరుసగా ఐదో ఏడాది కూడా జీతం తీసుకోలేదు. ఇక ముకేశ్ అంబానీ 103.3 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే 18వ కుబేరుడిగా కొనసాగుతున్నారు. మరోవైపు ముకేశ్ అంబానీ ముగ్గురు పిల్లలు ఇషా అంబానీ పిరమల్, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలు 2023 అక్టోబర్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా బోర్డులో చేరిన విషయం తెలిసిందే. వారు కూడా జీతాలు తీసుకోవడం లేదు. బోర్డు సమావేశాలకు హాజరైనప్పుడు ఫీజులు మాత్రం చెల్లిస్తారు. అలాగే సంస్థ లాభాలపై కమీషన్‌నూ తీసుకుంటారు. వారు 2025 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కొక్కరు సిట్టింగ్ ఫీజుగా రూ.6 లక్షలు, కమీషన్‌గా రూ.2.25 కోట్లు అందుకున్నారు. అంతకు ముందు ఏడాది 2024 ఆర్థిక సంవత్సరంలో వారు ఒక్కొక్కరు రూ.కోటి కమీషన్ పొందారు. ఇక ముకేశ్ అంబానీ బంధువులైన నిఖిల్, హితల్ మేస్వానీ 2025 ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కరు రూ.25 కోట్లు అందుకున్నారు. అందులో రూ.7.28 కోట్లు జీతం, ప్రోత్సాహకాలు కాగా, రూ.44 లక్షలు రిటైరల్ బెనిఫిట్స్, రూ.17.28 కోట్లు కమీషన్‌గా అందుకున్నారు. ఇక ఆగస్టు 2023లో బోర్డు నుంచి వైదొలిగిన నీతా అంబానీకి సంబంధించిన వివరాలు 2025 ఆర్థిక సంవత్సరంలో కనిపించ లేదు. అంతకు ముందు ఏడాది నీతా సిట్టింగ్ ఫీజుగా రూ.2 లక్షలు, రూ.97 లక్షలు కమీషన్‌గా అందుకున్నారు. ఇక 2022-23కుగాను నీతా అంబానీ రూ.6 లక్షల ఫీజు, రూ.2 కోట్ల కమీషన్‌గా పొందారు.

# బీహెచ్ సిరీస్ నంబర్ ప్లేట్ ఎవరు తీసుకోవచ్చు? ప్రాసెస్ ఏమిటి?

ఉద్యోగరీత్యా కొందరు వేర్వేరు రాష్ట్రాలకు బదిలీ అవుతుంటారు. మారిన ప్రతిసారీ తమ వ్యకిగత వాహనానికి రీ రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉంటుంది. అలాంటి అవసరం లేకుండా బీహెచ్ సిరీస్ నంబర్ ప్లేట్ తీసుకోవచ్చు. దీనివల్ల రాష్ట్రం మారినప్పటికీ వాహనం రిజిస్ట్రేషన్ బదిలీ చేయాల్సిన అవసరం ఉండదు. 2021లో రోడ్డు రవాణా, రహదారి మంత్రిత్వశాఖ ఈ సిరీస్‌ను ప్రారంభించింది. ఇంతకీ ఏంటీ బీహెచ్ సిరీస్? దీనివల్ల లాభాలేంటి? అర్హులెవరు? బీహెచ్ సిరీస్ నంబర్ ప్లేట్‌ను ఎలా పొందాలి?

### ఏంటీ బీహెచ్ సిరీస్?

వివిధ రాష్ట్రాల్లో పనిచేసే ఉద్యోగుల వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేసేందుకు భారత్ సిరీస్ (BH) నంబర్ ప్లేట్లను కేంద్రం ప్రవేశపెట్టింది. రాష్ట్రాల వారీగా రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నంబర్ ప్లేట్‌తో పోలిస్తే బీహెచ్ సిరీస్ నంబర్ ప్లేట్ కాస్త భిన్నంగా ఉంటుంది. దీనిలోని అంకెల అమరిక వేరుగా ఉంటుంది. ముందుగా రిజిస్ట్రేషన్ చేసిన సంవత్సరం, బీహెచ్ (BH) సిరీస్, నాలుగంకెల రిజిస్ట్రేషన్ నంబర్, తర్వాత వాహన కేటగిరీని తెలిపే రెండు ఆంగ్ల (A to Z) అక్షరాలు ఉంటాయి. ఉదాహరణకు 25 BH 8262 RR అనేది ఒక కారు నంబర్ అనుకుంటే.. ఈ వాహనం 2025లో భారత్ సిరీస్‌లో రిజిస్టర్ అయిందన్నమాట. 8262 అంకెలు రిజిస్ట్రేషన్ నంబర్. చివరి ఆంగ్ల అక్షరాలను కూడా ర్యాండమ్‌గా కేటాయిస్తారు.

### బీహెచ్ సిరీస్ వల్ల లాభాలేంటి?

సాధారణంగా స్టేట్ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనంతో మీరు మరో రాష్ట్రంలో నివసించడానికి వెళ్లినట్లయితే 12 నెలల్లో మీ వాహన రిజిస్ట్రేషన్‌ను మార్చుకోవాలి. లేదంటే ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినట్లు పరిగణిస్తారు. అదే బీహెచ్ సిరీస్ అయితే దేశమంతటా చెల్లుబాటవుతుంది. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వెళ్లినా వాహనాన్ని మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ మీరు వాహనాన్ని వేరే రాష్ట్రానికి చెందినవారికి అమ్మాలనుకున్నా ఏ సమస్యా ఉండదు. ప్రమాదాలు, చోరీ జరిగే సందర్భాల్లో వాహన యజమానిని గుర్తించేందుకూ ఇది ఉపయోగపడుతుంది. స్టేట్ నంబర్ ప్లేట్‌తో కొత్త కారు కొన్నప్పుడు మామూలుగా 15 ఏళ్ల రోడ్డు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వాహన పరిమాణం, ఇంజిన్ సామర్థ్యం, వాహన రకాన్ని బట్టి ఈ పన్ను ఉంటుంది. బీహెచ్ సిరీస్ తీసుకున్నట్లయితే రెండేళ్లకో సారి రోడ్డు పన్ను చెల్లించాలి.

### దీనికి ఎవరు అర్హులు?

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంక్ ఉద్యోగులు, రక్షణ సిబ్బంది, పరిపాలనా సేవల ఉద్యోగులు ఈ నంబర్ ప్లేట్‌ను పొందొచ్చు. ప్రైవేటురంగంలో పనిచేసే ఉద్యోగులు దీనికి దరఖాస్తు చేసుకోవాలంటే.. వారు పనిచేసే కంపెనీ కనీసం నాలుగు రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజిస్టర్ అయి ఉండాలి. బీహెచ్ సిరీస్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే వాహన కాలుష్య ధ్రువీకరణ పత్రం (పీయూసీ) కలిగిఉండడంతో పాటు వాహన రోడ్డు ట్యాక్స్‌ను చెల్లించి ఉండాలి.


ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

వాహన యజమాని పోర్టల్లో లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చు. ఆథరైజ్డ్ ఆటోమొబైల్ డీలర్ ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. వాహన యజమాని తరపున ఆటో డీలర్ వాహన్ పోర్టల్‌లో ఫారం 20 అప్లోడ్ చేస్తారు. ప్రైవేట్ ఉద్యోగులైతే ఫారం 60, ఫారం 27(A), ఎంప్లాయిమెంట్ ఐడీ, వర్క్ సర్టిఫికెట్, పాన్, ఆధార్ వంటి డాక్యుమెంట్స్ సమర్పించాలి. తరువాత రాష్ట్ర రవాణాశాఖ అధికారులు అర్హతను పరిశీలించి బీహెచ్ ప్లేట్‌ను మంజూరుచేస్తారు. ఆర్టీవో నుంచి ఆమోదం పొందిన తర్వాత మోటారు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.




# టారిఫ్‌ల మథనంతో భారత్‌కు అమృతం దక్కేనా?

## ఆనంద్ మహీంద్రా సలహా ఇదే



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా భారత్‌పై అదనపు సుంకాల బండ మోపారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. భారత్‌పై ఉన్న టారిఫ్‌లను రెట్టింపు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ నుంచి టారిఫ్‌ల రూపంలో ఎదురైన సంక్షోభాన్ని అవకాశంగా మల్చుకోవాలని సూచించారు. ఇందుకోసం భారత్ రెండు బలమైన అడుగులు వేస్తే సుంకాల మథనంతో మనకు అమృతం దక్కే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆనంద్ మహీంద్రా 'ఎక్స్' ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ''అమెరికా మొదలుపెట్టిన టారిఫ్‌ల యుద్ధంతో కొన్ని అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నట్లు కన్పిస్తోంది. ఉదాహరణకు, ఫ్రాన్స్, జర్మనీ, కెనడా వంటి దేశాలపై సుంకాల విధింపుతో అవి సొంత వ్యూహాలకు పదునుపెట్టాయి. ఫలితంగా ప్రపంచవృద్ధికి కొత్త ఇంజిన్లు లభిస్తున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ సంక్లిష్ట క్షణాలను అవకాశంగా మల్చుకోగలదా? 1991లో మన దేశంలో ఏర్పడిన విదేశీ మారక నిల్వల సంక్షోభంతో లిబరలైజేషన్‌కు నాంది పడింది. ఇప్పుడు కూడా ఈ సుంకాల 'మథనం'తో మనకు 'అమృతం' దక్కేనా? ఇందుకోసం భారత్ రెండు బలమైన అడుగులు వేయాలి''

**భారత్‌పై సుంకాల బండ..** ''ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని వేగంగా మెరుగుపర్చాలి. సంస్కరణలకు మించి పెట్టుబడి ప్రతిపాదనలకు ప్రభావవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను సృష్టించాలి. ప్రపంచ పెట్టుబడులకు తిరుగులేని వేదికగా మనం మారాలి. ఇక, విదేశీ మారక నిల్వలను పెంచుకునేందుకు పర్యాటక రంగాన్ని శక్తిగా మలచాలి. ఈ రంగంతో ఉపాధి కూడా పెరిగే అవకాశం ఉంది. వీసా ప్రాసెసింగ్, టూరిజం కారిడార్ల వంటి వాటిని మెరుగుపర్చాలి. వీటితో పాటు ఎంఎస్ఎంఈలకు ద్రవ్యలభ్యత సమకూర్చాలి. తయారీ రంగంపై దిగుమతి సుంకాలను క్రమబద్ధీకరించాలి. పోటీతత్వాన్ని పెంచాలి'' అని ఆనంద్ మహీంద్రా రాసుకొచ్చారు.

భారత్‌పై ఇప్పటికే ఉన్న 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ నిన్న ప్రకటించారు. కొత్తగా విధించిన అదనపు 25% సుంకాలను ఈనెల 27 నుంచి అమలుచేస్తామని వెల్లడించారు. ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. భారత్ చేసే 86 బిలియన్ డాలర్ల ఎగుమతులపై ఈ టారిఫ్‌లు తీవ్ర ప్రభావం చూపించనున్నాయి.

# మళ్లీ రికార్డు స్థాయికి బంగారం ధర!



దిల్లీ: బంగారం ధరమళ్లీ కొండెక్కి కూర్చుంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని ప్రవీణ్‌సింగ్ అనే మరో అనలిస్ట్ పేర్కొన్నారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం । తెలంగాణ
8 ఆగస్టు 2025
ninadam.in

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, ఆగస్టు7 (నినాదం)** :మల్లా పూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీ బాబా నగర్ కాలనీలో సుమారు 51 లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ఎస్వీ నగర్ లో పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు ఇంజి నీరింగ్ అధికారులకు భూగర్భ డ్రైనేజి చాంబర్లు ఏర్పాటులో వర్షపు నీరు నిలువ కుండా తగిన చర్యలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి, కాలనీ వాసులు అధ్యక్షుడు నెమలి రవి, వేల్పుల వెంకటేష్, సనాల రవి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, భూమండ్ల శ్రీశైలం, రాపోలు శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేర్లింగంపల్లి ప్రతినిధి, (నినాదం)** : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశు భ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య భద్రతే మన భద్రత అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, భారతి నగర్ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి శేరిలింగంపల్లి జోనల్ కార్యలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే, డీసీ శశిరేఖ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి పి పి ఈ కిట్లను పారిశుధ్య సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తల్లిదండ్రులతో సమానమని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు మన పరిసర ప్రాంతాలను, కాలనీలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుతు, కాలనీలలో ప్రశాంత వాతావరణం కల్పించుట కోసం పని చేస్తున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు రోడ్లను శు భ్రంగా చేస్తూ నిత్య శ్రామికులుగా పనిచేస్తున్నారని, పరిసరాల పరిశు భ్రతే ధ్యేయంగా పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాడమే కాకుండా వారి ఆరోగ్యము, రక్షణ కూడా మన బాధ్యత అని అన్నారు. పారిశుధ్య కార్మికులను, ఎంటమాలజీ, పారిశుధ్య సిబ్బందిని కాపాడుకోవాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో ఆరోగ్య పరిరక్షణకు పిపిఇ కిట్లను పారిశు ద్ధ్య సిబ్బందికి అందచేయడం జరిగినదని అన్నారు. విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కిట్లను అందుకున్న కార్మికులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రంగస్వామి, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు మెడికల్ సిబ్బందికి సమస్యలపై అవగాహన కార్యక్రమం



**అల్వాల్, ఆగస్టు 7( నినాదం)**:ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కుత్బుల్లాపూర్ వారి అవగాహనతో ప్రభుత్వ ఆసుపత్రి అల్వాల్ లో తల్లి వారోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు మెడికల్ సిబ్బందికి ఆరోగ్యపరమైన సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ శ్వేత, విజయ్, స్వప్న, అల్వాల్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదమ్ములకు అవార్డులు.. గ్రామస్తుల అభినందనలు



**కొడంగల్, ఆగస్టు 07 (నినాదం)**:బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన ఒగ్గుకళాకారులు తమ కళాబృందంతో కలిసి ఒగ్గుడోలు విన్యాసాలు ప్రదర్శిస్తున్న సంద ర్భంగా వారి కళానైపుణ్యాన్ని గుర్తించి సంస్కృతి కళానికేతన్ స్వచ్ఛంద సంస్థ మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారు ఒగ్గుబీరప్ప-ఒగ్గు శివకుమార్ లకు అఖండ భారత్ కళారత్న పద్మజ్యోతి అవార్డుల ను అందించారు. ఈసందర్భంగా అవార్డులు పొందిన అన్నదమ్ములు బీరప్ప, శివకుమార్ లను నాందార్ పూర్ గ్రామస్తులు గురువారం పంచాయతీ కార్యాలయంలో శాలువా లతో సత్కరించి అభినందించారు. వారికి బాల్యంలో చదువు నేర్పిన టీచర్లు కూడా వారిని సత్కరిం చి అభినందించారు. అన్నదమ్ములు ఇద్దరూ ఒకేసారి, ఒకే వేదికపై అవార్డులు అందుకోవడం పట్ల, గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందిస్తున్నారు.నాందార్ పూర్‌లో జరిగిన సన్మాన కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి శోభరాణి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్, యువకులు నవీన్, శివకుమార్,జయశంకర్, రఘు, వెంకటయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

## చెట్లను రక్షిద్దాం - మానులై మనకు రక్షణనిస్తాయి

### చెట్లకు రాఖీలు కట్టిన ఏర్పుమళ్ళ విద్యార్థులు

### ఉపాధ్యాయుల ప్రోత్సాహం తో వినూత్న ప్రయత్నం



**కొడంగల్ ఆగస్టు7 (నినాదం)** : చెట్లను కాపాడుదాం అవి మనల్ని కాపాడుతాయనేది అందరికీ తెలిసిన నానుడి. రాఖి పండగ అనగానే అక్కా చెల్లెల్లు, అన్నదమ్ముల కు రాఖీలు కట డం ఆనవాతీ పండుగ. ఈ పండగ పై విద్యార్థులకు అవగాహన కల్పించేం దుకు పాఠశాలల్లో విద్యార్థిని లచేత విద్యార్థుల కు రాఖీలు కట్టించి రాఖీ పండగ విసిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థుల కు వివరిస్తారు. కానీ బొంరాస్ పేట్ మండలం లోని ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాల లో వినూత్నమైన ధోరణిలో రాఖీ పండగ ఉత్సవాలు జరుపుకున్నారు. రాఖీ కట్టిన మనుషులు రేపటికి తోడుగా ఉండడం ఎంత అవసరమో, అంతకంటే ఎక్కువగా చెట్లను రక్షించుకోవడం ప్రతిపౌరుడి బాధ్యత అని తెలియజేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల చేత పాఠశాల ఆవరణలోని చెట్లకు రాఖీ లు కట్టి,చెట్లను నాటడం, చెట్లను కాపాడుకోవడం,వల్ల జరిగే అనేక రకాల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. విద్యాబోధనకు పుస్తక పాఠం మాత్రమే కాదు విద్యార్థుల మనసు కు హత్తుకునే పాఠాలు చెప్పేందుకు ఇలాంటి ఉదాహరోపేత పాఠాలు చాలా ఉపయోగపడతాయని,ఇంతచక్కటి ఉదహారణతో రాఖీ పండగ ఉత్సవాలు, చెట్ల ఆవశ్యకతను విద్యార్థుల కు వివరించిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, బాటసారులు చాలా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు సర్ధార్, కిషన్, జ్యోతి,లతోపాటు బాలబాలికలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలోని రోడ్ల మరమ్మతులకు మొదటి ప్రాధాన్యత

### జేఎంసీ కమిషనర్ ఎన్.వసంత



**జవహర్ నగర్, ఆగస్టు 7 (నినాదం)** : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంత ర్గత రోడ్ల మరమ్మత్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొ రేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చెన్నాపురం ఎక్స్ రోడ్ నుండి కాప్రా వంపుగూడ కు వెళ్లే రహదారి గుంతల మయం అవ్వడంతో స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు కమిషనర్ ఆదేశాలతో గురువారం మరమ్మతులు చేయడం జరిగింది. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారికి భారీ ఎత్తున గుంతలు పడ్డాయి. కమిషనర్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది గుంతల దగ్గర వెట్ మిక్స్ వేసి చదును చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను మిగతా కార్పొరేషన్లన్నింటికంటే ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ముఖ్యంగా పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నాగేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత

### ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి, సంగారెడ్డి,70,116 విరాళం

**చేవెళ్ల ఆగస్టు 07( నినాదం)**: ఆధ్యాత్మిక చింతన తోటే మానసిక ప్రశాంతత దొరుకుతుందని ఎలిగేటి జంగారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి, తంగడపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ రూ 70.116. విరాళాలను ఆలయ కమిటీకి అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన తోటే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని,అన్నారు. ఆలయ నిర్మాణంలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్,రాములు గౌడ్,చంద్రయ్యగౌడ్ ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి , ఎలిగేటి సురేందర్ రెడ్డి ఎలిగేటి రాజేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్ ఎలిగేటి శ్రీనివాస్ రెడ్డి ఎలిగేటి జనార్దన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లవాడ రవీందర్ గౌడ్ షాబాద్ వెంకటయ్య షాబాద్ కృష్ణయ్య కుమ్మరి నర్సింలు మూలమల్లా సత్తయ్య కుమ్మరి కిష్టయ్య ప్రశాంత్ రెడ్డి బాగిరెడ్డి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (నినాదం)** : ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజానీకానికి ఒక వరం లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోళ్లను హనుమంత రెడ్డి తెలిపారు. నియోజకవర్గానికి చెందిన పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పేద ప్రజానికం బాధలను తెలుసుకున్న కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయిం చారు. గురు వారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బౌరంపేట్ వాసులు - దుద్దు నర్సింగ్ రావు కు రూ. 30వేలు, 126- డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు సర్వేపల్లి పద్మ కు రూ. 60వేలు, బాచుపల్లి వాసులు పద్మజ డిక్కల కు రూ. 60వే లు, 132 డివిజన్ సుచిత్ర వాసులకు నారెడ్ల మధుసూదన్ రెడ్డికి రూ. 60వేలు, బాచుపల్లి వాసులు కమ్మని దామోదర్ కు రూ. 20 వేల చొప్పున మంజూరు చేయించి సిఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాల ను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతారెడ్డి మాట్లాడు తూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుం దని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి కల్యాణం

**అల్వాల్. ఆగస్టు 7 (నినాదం)** : బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడవరోజు శ్రీవారి కల్యాణ మహోత్సవంలో భాగంగా పుణ్యాహవాచన క్రతువు. సుముహర్తము గుడ జీర ధారణ. తిరు మాంగల్య ధారణ కళ్యాణమూర్తం లో స్వామివారికి అశేష భక్తుల సమక్షంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, ఆగస్టు 7(నినాదం)**: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజకీయాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్ పల్లి లోని సౌజన్య కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిని శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ చేతుల మీదుగా గౌతం నగర్ కు చెందిన అర్హులైన పలువురికి సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.లబ్ధిదారులకు మొత్తం ?1,36,000 విలువైన చెక్కులను అందజేశారు.లబ్ధిదారుల వివరాలు: కాల్వ రజితు 24,000 పాశం బాలమ్మ ు ?16,500 కొట్టారి సారిక ు ?31,000 నీలా రవీందర్ ు ?28,500 ఎండి రఫీ ు ?36,000 శకులను అందజేసినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో జేఏసీ వెంకన్న, మేకల రామయాదవ్, బైరు అనిల్, రెబ్బ వాసు, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఆగస్టు 7 (నినాదం)**:అల్వాల్ డివిజన్ ఆనందరావు నగర్ కాలనీలో 7 లక్షల రూపాయలతో వ్యయంతో కూడిన సివరేజ్ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణమాచారి, ఎన్నో రోజులుగా అభివృద్ధికి నోచుకోని కాలనీ సమస్యలకు ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లా డుతూ అల్వాల్ డివిజన్ అభివృద్ది ప్రధాన ధ్యేయం పనిచేస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో శేఖర్, ఇబ్రహీం, కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ హరిబాబు ,శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, రేవతి ,నాయకులు యాదగిరి గౌడ్, లింగారెడ్డి, సాజిద్, హరి, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### ఆత్మీయ సమేళనంలో నర్మదకిష్టప్ప



**కొడంగల్, ఆగష్టు 07 (నినాదం)**:త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేద్దాం అని బిఆర్ ఎస్ పార్టీ నాయకురాలు నర్మదకిష్టప్ప అన్నారు. బుధవారం వారి స్వగ్రామం అంగడిరాయిచూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు భోగస్ అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్ని పనుల్లో విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బోగస్ మాటలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్ళాలని, కార్యకర్తలకు సూచించారు.బిఆర్ ఎస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వం లో పార్టీ శ్రేణులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బిచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, తూర్పు వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### నూతన రాజగోపురం నిర్మాణ పనులకు శంకుస్థాపన

### 142 అడుగులు, 9 అంతస్తులు 8 కోట్ల నలబై లక్షలు ఎందుకు భారీ రాజగోపురం నిర్మాణం



**జిన్నారం ఆగస్టు 7 (నినాదం)** : రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. దేవాలయం ఆవరణలో 8 కోట్ల 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 142 అడుగుల పొడవుతో 9 అంతస్తులతో నిర్మించ తలపెట్టిన రాజ గోపురం పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ఘనమైన చరిత్ర కలిగిన బొంతపల్లి దేవస్థానం అభివృద్ధికి గత దశాబ్దికాలంగా సంపూర్ణ సహకారం అంది స్తున్నామని తెలిపారు. ఆలయంలో రాజప్రకారంతోపాటు మూడు రాజగోపాలాలు సైతం నిర్మించడం జరిగిందని తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో భవిష్యత్తు తరాలకు ఆలయ ప్రాశస్తిని తెలియ జేసేలా రాజ గోపురం నిర్మించబోతున్నట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజగోపురం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆలయ చైర్మన్ ప్రతాప రెడ్డి, మాజీ చైర్మన్ భద్రప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుక్కు గూడ మున్సిపాలిటీను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**మహేశ్వరం, ఆగస్టు 7 (నినాదం )** : తుక్కుగూడ మున్సిపా లిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మాజీ కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. గురు వారం మహేశ్వరం మండలం తుక్కు గూడ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పరిధిలోని హెచ్ పి పెట్రోల్ పంపు పక్కన కాలనీ మంజూరైన రూ. 40 లక్షల వ్యయంతో అభివృద్ధి మున్సిపాలిటీ ఫండ్ అండ్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ కాంట్రాక్టు అధికారులు సిబ్బంది మాజీ కౌన్సిలర్ రవి నాయక్ పరిశీలించి మాట్లాడారు.. నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు సమస్య తలెత్తకుండా ప్రతిగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆయన కోరారు. స్థానిక ప్రజలకు డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారం అన్నారు. ఈ పని పూర్తి కాగానే మున్సిపాలిటీ ఫండ్ తో రూ. 40 లక్షలు సిసి రోడ్ పనులను ప్రారంభిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సమస్య పరిష్కారమే లక్ష్యంగా రవి నాయక్ ముందుండి ప్రజాసేవ చేస్తూ ప్రజల కోసమే జీవితం ప్రజల కు అండగా నేను ముందుండి పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**నాచారం, ఆగస్టు 7 (నినాదం)** :మీర్పేట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రభు త్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రుచిచూసి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కార్పొ రేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్న భోజ నంలో మెనూను ఖచ్చితంగా పాటించాలని, మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన సరుకులను వాడాలని సూచించా రు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే సరుకుల స్టోర్ ను పరిశీలించారు. సరుకుల వివరాలను ఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు జానకి కుమారి, శాంత భాయ్, అరుణ దేవి, మాధవి, దేవి, సరిత, కృష్ణమూర్తి, పద్మ, కవిత, అనిత మరియు కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మురళీ చారి, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు కంప్యూటర్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (నినాదం)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ సూరారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్య త్తును ఉజ్వ లంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకు నేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు రాఖీలు కట్టిన చిన్నారులు



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు7 (నినాదం):** నిత్యం ట్రాఫిక్ విదుల్లో బిజీగా ఉండే ట్రాఫిక్ పోలీసులకు ఆ చిన్నారులు రాఖీ పండుగను ముందస్తుగా జరిపి అక్కడి పోలీసులను, పట్టణ ప్రజలను అబ్బురపరిచారు. నిజానికి రాఖీ పౌర్ణమి శనివారం జరగనుంది. స్థానిక అభ్యాస పాఠశాల చిన్నారులు ముందస్తు రాఖీ పండుగను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నే జరుపుకొన్నారు. పదుల సంఖ్యలో బడి ఈడు చిన్నారులు యూనిఫామ్ ధరించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు రావడంతో ఏమైంది అన్న అనుమానం తో చూస్తున్న ట్రాఫిక్ పోలీసులకు రక్షాబంధన్ ముచ్చట చేరవేశారు. దీంతో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్. ఐ మల్లేశం, మిగతా పోలీసులు సంతోషంతో చిన్నారులతో రాఖీలను కట్టించుకొన్నారు. ఈ ముచ్చట జగిత్యాల పట్టణంలో తెలియడంతో చిన్నారులను మెచ్చుకొన్నారు.

### జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో..

## చేనేత కార్మికులకు ఫ్రూట్స్ పంపిణీ



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం అర్థ శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట అధ్యాపకులు, విద్యార్థులు, ఇన్ చార్జి ప్రిన్సిపాల్.. పట్టణంలోని బాలాజి చేనేత సహకార సంఘం కార్మికులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఓ. కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో చేనేత రంగం పోషించిన పాత్రను కొనియాడారు. అర్థ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే. రాజేంద్రం మాట్లాడుతూ.. ప్రస్తుతం చేనేత రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. అనంతరం.. విద్యార్థులు, అధ్యాపకులు 40 మంది చేనేత కార్మికులకు ఫ్రూట్స్ పంపిణీ చేసి.. జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సర్వం సిద్ధం



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం):** ఈనెల 11 సోమవారం రోజున జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూల కార్యక్రమం కు ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ జమ్మికుంట మండల పరిషత్ లో మం డల స్థాయి అధికారులకు ఎన్ డి డి మీద కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి ఎన్ డి డి కార్యక్రమం విజయవంతం కావడం కోసం సలహాలు సూచనలు మండల స్థాయి అధి కారులకు నివేదించడం జరిగింది. మున్సిపల్ పరిధి మండల పరిధిలోని ప్రాథమిక పాఠ శాలలు, గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని, 11వ తేదీ నాడు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని పిల్లలకు 18వ తేదీ నాడు వేయడం జరుగుతుందని,సోమవారం (11వ తేదీ ఆగస్టు) రోజు జరగబోయే జాతీయ నులిపురుగుల కార్యక్రమం విజయవంతం చేయు టకు ప్రజాప్రతినిధులు,అధికారులు, పత్రికా ప్రతినిధులు సహకరించగలరని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ఎంపీడీవో, హేమలత ఎంఈఓ,డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, రమాదేవి అంగన్వాడి సూపర్వైజర్, మహేష్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, నరేందర్ హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ హైస్కూల్లో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ తనిఖీ



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 7( నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ గురువారం స్థానిక ఓల్డ్ హైస్కూల్లో తనిఖీ చేశారు. గురువారం ఉదయమే ప్రార్థన సమయంలో పాఠశాలకు వచ్చిన అయన ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా పాఠశాల లో లైబ్రరీ, ల్యాబ్ వినియోగంపై ఆరా తీశారు. గత మే నెలలో టీచర్లకు కెపాసిటీ బిల్డింగ్ పై ఇచ్చిన శిక్షణ పాఠశాలలో ఏ మేరకు అమలు చేస్తున్నారోనని తనిఖీ చేశారు . అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెస్సన్ ప్లాన్స్, టీచింగ్ డైరీలు, బేస్ లైన్ జవాబు పత్రాలను తనిఖీ చేశారు. ఈ మాసంలో ఉద్యోగ విరమణ పొందుతున్న దుర్గా ప్రసాద్ ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, అర్బన్ ఎం. ఈ. వో చంద్రకళ సెక్టోరియల్ ఆఫీసర్లు మహేష్, రాజేష్, పి ఆర్ టి యు టి టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిన్ పల్లి ఆనంద్ రావు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్ట పగలు మహిళ కిడ్నాప్

**రోడ్డు ప్రమాదంతో, బట్టబయలైన కిడ్నాప్**
**పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు,**
**ముగ్గురిపై కిడ్నాప్ కేసు నమోదు**







**చేవెళ్ల /రాజేంద్రనగర్,ఆగస్టు 07 (నినాదం):** ఇచ్చిన అప్పు తిరిగి అడిగినందుకు మహిళను కిడ్నాప్ చేసి కారులో ప్రమాదం జరిగి బట్టబయలైన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొడకల్లా పద్మజ,తన భర్త బుచ్చయ్యకు మతిస్థిమితం సరిగా ఉండడం లేదని శంషాబాద్ మండలం మల్కారంలోని ఆశాజ్యోతి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుంది. అయితే గత 5వ తేదీన మధ్యాహ్నం సమయంలో భర్తకు బట్టలు ఇవ్వడానికి మల్కారంలోని ఆశాజ్యోతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్తకు ఇచ్చేందుకు వచ్చింది. అనంతరం భర్తకు పండ్లు తీసుకొచ్చేందుకు వెళ్లేందుకు బయటకు వచ్చిన సమయంలో ఆలూరు గ్రామానికి చెందిన కమ్మేట విజయ్, వెంకటేష్, సాయి ముగ్గురు కలిసి ఇటిగ కారు TG 07 JE 8196 కారులో బలవంతంగా ఆమెను కిడ్నాప్ చేసి తీసుకెళ్తుండగా ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించక వారంతా ఆమెపై దాడి చేసి బెదిరించారని అన్నారు. మరోసారి ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ కూడా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న మరో కారును ఇటిక కారు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో పద్మజకు, కిడ్నాప్ చేసిన విజయ్ వెంకటేష్ సాయి లకు తీవ్ర గాయాలు కావడంతో ఆర్జీఐఏ పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో మహిళను కిడ్నాప్ చేసిన విజయ్, సాయి, వెంకటేష్ లపై కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డ్రైవర్ల చేతుల్లోనే అందరి జీవితాలు

**టెన్షన్స్ వదిలి ప్రశాంతంగా**
**బస్సు నడపాలి**
**జగిత్యాల డిపో మేనేజర్ కల్పన**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 7( నినాదం ):** ఆర్టిసి బస్సులను నడిపే డ్రైవర్ల చేతుల్లోనే ఆ బస్సులో ఉన్న అందరి జీవితాలు ఆధారపడి ఉన్నాయని ఏకాగ్రత, జాగ్రత్తతో బస్సును నడిపితేనే డ్రైవర్, ప్రయాణికుల కుటుంబాలు సంతోషం గా ఉంటాయని జగిత్యాల డిపో మేనేజర్ కల్పన అన్నారు. గురువారం జగిత్యాల డిపోలో ప్రమాదాల నివారణ కై డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డి. ఎం. మాట్లాడుతూ బస్సును నడిపే డ్రైవర్ చేతుల్లోనే ఎందరివో కుటుంబాలు ఆధారపడి ఉంటాయన్నారు. బస్సును నడిపేందుకు డ్యూటీకి వచ్చే ప్రతి డ్రైవర్ టెన్షన్లను వదిలేసి ప్రశాంతంగా బస్సును నడిపేందుకు సిద్ధం కావాలన్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను, పాదచారులను, ఇతర వాహనాలను గమనిస్తూ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి బస్సు లను నడిపించాలని సూచించారు. బస్టాండ్ లో బస్సును వెనక్కి తీసేటప్పుడు కండక్టర్ సూచనలు పాటిస్తూ బస్సును తీయాలన్నారు. అలాగే మద్యం సేవించి, సెల్ ఫోన్లో మాట్లాడుతూ బస్సును నడపకూడదన్నారు. వర్షా కాలంలో కొంత జాగ్రత్త తో బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏ. ఈ. ఎం. కవిత, సేఫ్టీ వార్డెన్ ఎస్. జే. రెడ్డి తోపాటు పలువురు అధికారులు, డ్రైవర్లు ఉన్నారు.

### వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## చేనేత కార్మికులకు ఘన సన్మానం

**చేనేత కార్మికులను సత్కరించిన**
**కుడికాల భాస్కర్ చిలుక మారి శ్రీనివాస్**
**పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు**



**జమ్మికుంట, ఆగస్టు7 (నినాదం):** హుజూరాబాద్ పట్టణంలోని రాంపూర్ గ్రామంలోగల బాపూజీ చేనేత సంఘంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారాహి ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్ హాజరై బాపూజీ సంఘంలో పనిచేస్తున్నటువంటి నేత కార్మికులకు టిఫిన్ బాక్స్ లతో పాటు, చేనేత కండువాలు బహుకరించి వారిని సత్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ,చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులకు సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని పద్మశాలి కార్మికుల శ్రేయస్సు కొరకు నావంతు సహాయక సాకారం అందిస్తున్నానని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతానని హామీ ఇచ్చిన కుడికాల భాస్కర్ ని చేనేత కార్మికుల నాయకులు రాజమౌళి తోపాటు మిగతా నేత కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారాహి సంస్థ డైరెక్టర్లు చిలుకమారి శ్రీనివాస్, గాజవెల్లి మనోహర్, జినుకల్ల లక్ష్మణ్ రావు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, తెలంగాణ చౌరస్తా తెలుగు దినపత్రిక స్టేట్ కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో చీఫ్ గాజంగి అఖిల్, చెల్పూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అడెపు సమ్మయ్య, శాలపల్లి పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు అడెపు పోచమల్లు, స్థానిక పద్మశాలి నాయకులు కురపాటి రామచంద్రం, చంద్రమౌళి, వెంకటేషం పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కార్డెన్ సెర్చ్

**57 ద్విచక్ర వాహనాలు, 7 అటోలు,**
**8 ట్రాక్టర్లు , 2 బుల్డోజర్లు, 1కారును సీజ్**



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం) :** కరీంనగర్ కమిషనర్ ఆదేశాల ప్రకారం గురువారం రోజు తెల్లవారుజామున హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుజురాబాద్ టౌన్ ఏరియాలో గల మామిళ్ల వాడ లో " కమ్యూనిటీ కాంటాక్ట్ " అనే ప్రోగ్రాం ద్వారా ప్రజలతో పోలీస్ కాంటాక్ట్ భద్రత కలిగించే విషయంగా మామిండ్ల వాడలోని అనుమానితులను అనుమానిత ప్రదేశాలను చెక్ చేయడం జరిగింది.. గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ వాటిపై అవగాహన చేయడం జరిగింది. ఇట్టి చెకింగ్ లో పోలీసులు 57 ద్విచక్ర వాహనాలను, 7 అటో లను, 8 ట్రాక్టర్లను , రెండు బుల్డోజర్ ఒక కారును సీజ్ చేశారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ , హుజురాబాద్ ఏసిపి మాధవి, హుజరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రూరల్ సిఐ జమ్మికుంట టౌన్ ,జమ్మికుంట రూరల్ సిఐ సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సాయి ఆశ్రమానికి ఆటో అందజేత



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మారుతి నగర్ లో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలకు వీణవంక మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన అనుమండ్ల ఇందిరా ఆమె భర్త కీ,, శే,,అనుమండ్ల సమ్మిరెడ్డి వారి కుమారుడు కిరణ్ కుమార్ కెనడాలో స్థిరపడి సి ఏ గా ఉద్యోగం చేస్తున్నారు. అనుమల్ల సమ్మిరెడ్డి జ్ఞాపకార్థంగా ఒక లక్ష రూపాయలు విలువ చేసే ఆటోను సాయి ఆశ్రమానికి వారు అందజేశారు.
అట్టి ఆటోను గురువారం హనుమకొండలో నివాసం ఉంటున్న వారి కూతురు అనూష చేతుల మీదుగా ఆటోను ప్రారంభించి ఆశ్రమానికి అందజేశారు. ఈ ఆటోను అందజేయడానికి ప్రముఖ పాత్ర వహించింది, ఆశ్రమ ముఖ్య సలహాదారుడు ఆశ్రమ అభివృద్ధిలో అనునిత్యం పాలుపంచుకుంటున్న ముక్కా బాబన్న అనుసంధానకర్తగా వ్యవహరించి ఈ ఆటోను ఆశ్రమానికి అందించటానికి ముఖ్యపాత్ర వహించారు. జమ్మికుంట మండల పరిధిలో ఉన్న శాయంపేట, ధర్మారం,జమ్మికుంట,కొత్తపెల్లి ఆబాది జమ్మికుంట చెలుపూరు తదితర గ్రామాలలో ఉన్న గ్రామాల నుండి డేస్ కాలర్స్ మానసిక దివ్యాంగ విద్యార్థుల కు ఈ ఆటో ఎంతగానో ఉపయోగపడుతుందని హనుమండ్ల ఇందిరా కుటుంబానికి ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు పేరెంట్స్ కమిటీ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సోదర భావం రక్షాబంధన్ సందేశం

**న్యూ మిలీనియం స్కూల్‌లో ఘనంగా రాఖీ వేడుకలు**



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం) :** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక బంధన్ వేడుక ముందస్తుగా న్యూ మిలీనియ ం పాఠశాలలో గురు వారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసి పట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, సృష్టిలో అన్నా చెల్లెల అనుబంధానికి ఒక ప్రత్యేకత ఉందని, సోదర భావం పవిత్రత రక్షాబంధన్ సందేశమని వెల్లడించారు. రాఖీ పండుగను మిలీనియం స్కూల్ విద్యార్థులు సంతోషంగా జరుపుకున్నారని తెలిపారు. ఈనెల తొమ్మిదో తారీఖు రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా పాఠ శాలలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరిస్తూ రాఖీ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఎలాంటి మనస్పర్థలు లేకుండా తోబుట్టువులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ ఇంటి ఆడపడుచు ఆశీర్వదించి కట్టే రాఖీకి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ నియామకం



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ఇల్లంతకుంట మండల కమిటీని గురువారం ప్రకటించారు. మండల ఉపాధ్యక్షుడిగా చారాల వైకుంఠం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి లాల్ మహమ్మద్ ను నియమించినట్లు ఆయన కార్యవర్గ సభ్యులుగా బండి మల్లయ్య మర్రి భూమి రెడ్డి రామ్ రాజయ్య రేణిగుంట్ల సారయ్య ఎడ్ల చిరంజీవి నీ నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది అమరులు అయ్యారని మరికొంతమంది లాటి దెబ్బలు తిని జైలుకు కూడా వెళ్లారని అలాంటివారిని ప్రభుత్వం గుర్తించి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఉద్యమ సమయంలో కష్టపడి పని చేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ వారిని ఆదుకోవాలని కోరారు. ఆనాడు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వీరోచిత పోరాటాలు చేశామని నేడు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు గుర్తింపు లేదని మేము తెచ్చిన తెలంగాణలో ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించి వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి మండల అధ్యక్షులు రావుల రాజబాబు రాజీరు రాజయ్య సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పిలుపు మేరకు వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా నిరోధించేందుకు చేపట్టిన వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పాదయాత్ర చేస్తూ పారిశుద్ధ్య పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డీసీ గంగాధర్, ఏఎంఒ హెచ్ శ్రీనివాస్, జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీ-లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు, సీజనల్ డిసీజ్ నివారణ అంశాలు క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు, దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి అయిన ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతం చేయాలని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల భద్రత పెంపొందించడంలో భాగంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్‌ను కూడా జీహెచ్ఎంసీ నిర్వహిస్తుందని తెలియచేసారు. ప్రజలు కూడా జి.ఎచ్.ఎం.సి సిబ్బందికి సహకరించి చెత్తను వీధుల్లోనూ కాలువలోను వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఇ.ఇ గోవర్ధన్ గౌడ్, ఎ.ఎం.ఒ.ఎచ్ శ్రీనివాస్, ఎ.సి.పి జిషాన్, యూ.బి.డి మేనేజర్ మనోహర్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డా. దీపాంకర్ పాల్, పి.ఓ రాజశేఖర్, సి.ఓ ముస్తఫా, ఎస్.ఆర్.పి ఎ. నాగేశ్వర నాయక్, డి.ఇ రమేష్, ఇంజినీరింగ్ విభాగం ఎ.ఇ శ్రావణి, ఎంటమాలజి ఎ.ఇ తేజ శ్రీ, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యూ.బి.డి సూపర్వైజర్ నాగ రాణి, టి.పి.ఎస్ మధు, ఎన్.ఎ.సి విశ్వనాథ్, జి.ఎచ్.ఎం.సి విభాగాల సిబ్బంది, నాయకులు జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, కృష్ణారావు, కట్టా శ్రీనివాస్, బి.వెంకటేష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, వెంకటకృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణితం, సైన్స్‌పై భయాన్ని పోగొట్టిన గీతం విద్యార్థులు

**కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో**
**అభ్యాస కార్యక్రమాల ఏర్పాటు**



**జిన్నారం ఆగస్టు 7 (నినాదం) :** లెక్కలు, సైన్స్ అంటే పిల్లల్లో సహ జంగా ఉండే భయాన్ని పోగొట్టి, వాటిపై మక్కువను పెంచేలా గీతం విద్యార్థులు కృషి చేశారు. సంగారెడ్డి జిల్లా, కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం గురువారం అభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అధ్యాపక సమన్వయకర్తలు డాక్టర్ పి. నరసింహ స్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి మార్గదర్శనం, పర్యవేక్షణలో జొన్నాడ విశాల్ భరద్వాజ్, ఆయన బృంద సభ్యులు జంగం విశాల్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్రాతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు గణితం, సైన్స్ ను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ఆనందించదగినదిగా చేయడంపై ఈ బృందం దృష్టి సారించింది. విద్యార్థుల దృక్పథాలు, భయాలను అర్థం చేసుకోవడానికి వారితో ముఖాముఖి నిర్వహించి, రోజువారీ జీవితంలో లెక్కలు, సైన్స్ యొక్క ఔచిత్యాన్ని చాటేలా ప్రదర్శనలు, శీఘ్ర గణన పద్ధతులతో కూడిన అభ్యాసాలతో సహా అనేక కార్యకలాపాలను నిర్వహించారు. వీటిలో గుణకార సత్వర మార్గాలు, భాగాహార ఉపాయాలు, భాగహార నియమాలు, అలాగే చతురస్రాలు, వర్గమూలాలు, ఘనాలు, ఘన మూలాలను గణించడానికి చిట్కాలను చెప్పి, విద్యార్థులతో ఆచరింపజేశారు. ఇవేగాక, క్విజ్ పోటీతో పాటు ఉల్లాసమైన ప్రశ్నోత్తరాల రౌండ్ నిర్వహించి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేలా చేశారు. సాధ్యమైన చోటల్లా ఆచరణాత్మక ప్రదర్శనలను చేర్చి, విద్యార్థులకు దృశ్యమానంగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థుల నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించడమే గాక, విద్యార్థులకు ప్రేరణాత్మక అనుభవంగా నిరూపితమైంది. గణితం, విజ్ఞాన శాస్త్రాన్ని విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోవడానికి, వారి మనస్సులలో భయాన్ని పోగొట్టి, వాటిపై మక్కువను పెంచడానికి దోహదపడింది అనడంలో అతిశయోక్తి లేదు.

## వివిఎం ద్వారా సైన్స్ పై
# మీ పరిజ్ఞానాన్ని పరీక్షించుకోండి
### -సైన్స్ ఉపాధ్యాయుడు మడక మధు



**మహదేవపూర్ ఆగస్టు 6, ( నినాదం):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో విద్యార్థులను ప్రోత్సహించడానికి రూపొందించ 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియలో పాల్గొని విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ఆన్లైన్ పరీక్ష ద్వారా సైన్స్ పై తమ పరిజ్ఞానాన్ని పరీక్షించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు మడక మధు అన్నారు. సైన్స్ పట్ల ఆసక్తిని రేకెత్తించడం మరియు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ పోటీ తెలంగాణతో పాటు దేశంలోని మొత్తం విద్యార్థులకు అందుబాటులో ఉందని జూనియర్ 6 నుండి 8వ తరగతి,సీనియర్9 నుండి 12వ తరగతి విభాగాలుగా విభజించబడి పాఠశాల స్థాయి ఈ పోటీలను తెలంగాణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లెవెల్ 1 అక్టోబర్ 28 నుండి నవంబర్ 2 వరకు, లెవెల్ నవంబర్ 19 నుండి 23 వరకు రాష్ట్రస్థాయిలో డిసెంబర్ చివరి వారంలో జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహించబడతాయని ఆయన వివరించారు. రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు వరుసగా 5000,3000,2000 రూపాయల సర్టిఫికెట్ లభిస్తుందని, అలాగే జాతీయస్థాయిలో విజేతలకు 25000 రూపాయల నగదు బహుమతితో పాటు భాస్కరా స్కాలర్షిప్ కింద ఏడాది పాటు నెలకు 2000 రూపాయలు, ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలు మరియు గుర్తింపు పత్రాలు లభిస్తాయని భవిష్యత్తులో రీసెర్చ్ మరియు సైంటిఫిక్ కెరియర్లకు మార్గం సుగమం అవుతుందని సైన్స్ పై ఆసక్తి ఉన్నవారికి మరియు సామర్థ్యాన్ని పరీక్షించుకోవాలనుకునే వారికి ఇది సరైన వేదిక అని ఆయన తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్



**మహదేవపూర్ ఆగస్టు 6, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ ప్రచారక్ విష్ణు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో విద్యార్థులు సోదర భావం తో మెలగాలని జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటూ సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పేట సాయి, వినయ్, సాయిరాం, భరత్ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సీమంతం వేడుకలు



**చింతపల్లి, ఆగస్టు 7 (నినాదం) :** మండల కేంద్రంలోని సాయి బాబా నగర్ లో ఉన్న అంగ న్వాడి కేంద్రం లో తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా బుధ వారం సీమంతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్ర పరిధిలో ఉన్న పిల్లల మా నసి కు అంగన్వాడీ ఉపా ధ్యాయు రాలు గోవింద అంజలి సీమంతం వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**మహాదేవపూర్, ఆగస్టు 7.( నినాదం):** గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి అన్నారు. బుధవారం తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి లో గర్భిణీ లకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత పై సి డి పి ఓ రాధికా రెడ్డి అవగాహన కల్పించారు,బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు పట్టిస్తే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని వివరించారు, గర్భిణీ దశ నుండే తల్లులు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఐరన్ మందులువాడాలని పుల్లని పండ్లు నిమ్మరసం త్రాగాలని సూచించారు.కనీసం 13గ్రాముల రక్తం వుండాలని తెలిపారు.ప్రతి గర్భిణీ, బాలింత లు ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ తెలిపారు. ఈ కార్యాక్రమంలో మెడికల్ అధికారిని సుకన్య, హెడ్ నర్స్ బాలమణి ఐ సి టీ సి కౌన్సిలర్ గాదె రమేష్, సూపర్ వైజర్ నాగరాణి. సత్యవతి, రమాదేవి,భాగ్యలక్ష్మి,వీణ.అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాల ద్వారానే రోగనిరోధక శక్తి పెరుగుతుంది

### ఆరు నెలలు తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలే ఇవ్వాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** నవజాత శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లి పాలే ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో గురు వారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరి అని, ఆ తర్వాత కూడా ఇతర ఆహారంతో పాటు ఇవ్వవచ్చని చెప్పారు. తల్లిపాలతో పిల్లలకి ఎన్నో రకాల పోషకాలు అందుతాయని తెలిపారు. కేవలం బిడ్డకు మాత్రమే కాకుండా తల్లికి కూడా పాలు ఇవ్వడం వల్ల మంచి లాభాలు ఉన్నాయని చెప్పారు. బిడ్డతో ఎమోషనల్ బాండింగ్ పెరగడమే కాకుండా, రొమ్ము క్యాన్సర్ ముప్పును నివారించవచ్చని తెలిపారు. కాబట్టి తల్లులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు. డాక్టర్లు సైతం కేవలం చికిత్సకి పరిమితం కాకుండా సమాజంలో ఇటువంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలు కూడా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించిన వైద్యులకు కలెక్టర్ అభినందించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా "డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు" అంటూ తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా వైద్య విద్యార్థులు చేపట్టిన నాటక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

-పలు వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్

ఎంసిఎచ్‌ను సందర్శించిన సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని పలు వార్డులను తనిఖీ చేసి వైద్యుల అటెండెన్స్ తనిఖీ చేశారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను మెరుగుపరిచే ఎన్ ఆర్ సి విభాగాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అడ్మిషన్స్, ఒపీ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అంగన్వాడీల నుంచి ఎన్ ఆర్ సి కి ఎంతమందిని పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను ఎన్ ఆర్ సి కి అడ్మిట్ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ ఆర్ సి విభాగం వినియోగాన్ని ఇంప్రూవ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నవజాత శిశువుల ఇంక్యుబేటర్ గదిని పరిశీలించిన కలెక్టర్ సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి లో రోగులను కింద కూర్చోకుండా అదనపు బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, జిజీహెచ్ సూపరిండెంట్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, రామచందర్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

## బీజేపీ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) మృతి చెందడం బీజేపీ పార్టీకి తీరని లోటు



**నర్సంపేట, ఆగస్టు 7 (నినా దం):** భారతీయ జనతా పార్టీ సీని యర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్(చిన్న )మృతి పార్టీ కి తీరని లోటని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గ్నోలరాణా ప్రతాపరెడ్డి అన్నా రు. అనారోగ్యం తో మృతి చెందిన రవీందర్ సింగ్ పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి,పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి,ఆర్థిక సహాయం చేయడం జరిగింది.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,శీలం సత్యనారాయణ,పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోండి

### వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులకు సంబంధించి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్ఫరస్ వంటి ఎరువుల వివరాలు, ధరల సూచిక బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆంజనేయులు గౌడ్ ఆదేశించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూశారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, కొరత లేకుండా చూసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

## పెండింగ్‌లో ఉన్న డైట్ చార్జీలు విడుదల చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 7(నినాదం):** సంక్షేమ వసతిగృహాలలో విద్యార్థులకు పెండింగ్ డైట్ చార్జీలు విడుదల చేయాలని కోరుతూ పీ డి ఎస్ యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉషారాణి కి గురువారం వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ నర్సంపేట సంక్షేమ హాస్టల్లో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య పెరుగుతుం దని,వారికి సరిపడా సంక్షేమ వసతిగృహాలు లేవని, ఉన్న హాస్టలు సొంత భవనాలుగా లేకపోవడం దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులకు సరిపడా బీ.సీ,ఎస్సీ,ఎస్టీ వసతిగృహాల్లో సరియైన వసతులు,సౌకర్యం లేవని,ఎంతోమంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో ఫీజులు కట్టలేక చదువులను మానేస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని హాస్టళ్లో సీట్ల సంఖ్యను పెంచాలని, విద్యార్థులకు సరిపడా బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నర్సం పేటలో నూతన ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టల్స్ (ఎస్ఎంహెచ్) ను ఏర్పాటు చేయాలన్నారు. వార్డెన్లు రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ జనరల్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివిలలో చదువుకునే విద్యార్థుల డైట్ చార్జీలు జనవరి నుండి నేటివరకు విడుదల చేయాలన్నారు.విద్యార్థుల డైట్ చార్జీలు సకాలంలో అందక సంక్షేమ వసతి గృహాలలో వార్డెన్లు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం సాధ్యపడడం లేదన్నారు. నెలల తరబడి డైట్ ఛార్జీలు పెండింగ్లో ఉండడంతో గత్యంతరం లేక వార్డెన్లు అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచినప్పటికీ, సకాలంలో డైట్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం సాధ్యపడుదనీ, ప్రభుత్వ లక్ష్యం నెరవేరదన్నారు. విద్యార్థులు మెనూ పాటించడం లేదని వార్డెన్ లను అడిగితే డైట్ చార్జీలు సకాలంలో రావట్లేదని వాపోతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులకు డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, వార్డెన్లు వసతి గృహాలకు అందుబాటులో ఉండేలా చూడాలని అజయ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నవీన్, ప్రశాంత్,కిషన్,రాకేష్,శ్రీకాంత్, చరణ్ వినయ్ పాల్గొన్నారు.

## విద్యార్థిని నవ్యను అభినందించిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం)** గోపాల్ పేట మండలం పోలికే పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నవ్యను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ యాదయ్యలు అభినందించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థిని నవ్య ప్రథమ బహుమతి పొందింది. ఈ సందర్భంగా విద్యార్థి నవ్యను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ యాదయ్య గురువారం మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేసి ప్రశంసించారు. ఉపన్యాస పోటీల్లో నవ్య ఇచ్చిన స్పీచ్ ను విని విద్యార్థులందరూ ఇదే విధంగా చక్కగా మాట్లాడాలని, మిగతా విద్యార్థులు అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరా చారి, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయుడు స్వామి ని కలెక్టర్ అభినందించారు

## చేనేత కార్మికుడు బైరి రమేష్‌కు ఘన సన్మానం



**కమలాపూర్ అగస్టు 7 (నినాదం):** మండల కేంద్రానికి చెందిన బైరి రమేష్ ను జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ముఖ్యఅతిథిగా హాజరై చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఇందులో కమలాపూర్ కు చెందిన బైరి రమేష్ ను సన్మానించి, ప్రశంసా పత్రం అందచేశారు.అనంతరం సత్యనారాయణ రావు మాట్లాడుతూ చేనేతరంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు దిడ్డి రమేష్, కేదాశి వెంకటేశ్వర్లు, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులి కంటి రాజేందర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కందికట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులుపాల్గొన్నారు.

## గుండెడులో అభివృద్ధి పనులు ప్రారంభం



**కమలాపూర్ ఆగస్టు 7 (నినాదం) :** కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో భవిష్య సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయాల అభివృద్ధి పనులను , భవిష్య సేవా సంస్థ చైర్మన్ నాగపురి రాజు స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి గురువారం ప్రారంభించారు. గ్రామంలోని మడేలయ దేవాలయ ప్రహరీ, గేటు, అలాగే ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరి నిర్మాణం, దేవాలయ ఆవరణలో బండ నిర్మాణ పనులను భవిష్య సేవా సంస్థ ద్వారా రూ 3 లక్షల 50 వేల నిధులు వెచ్చించి పనులు పూర్తి చేశామన్నారు.ఆ అభివృద్ధి పనులను గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని సంస్థ చైర్మన్ నాగపురి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లాండిగ లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ లు తిరుపతిరావు, లక్ష్మణరావు,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.


## నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేయాలి



**కమలాపూర్ ఆగస్టు 7 (నినాదం) :** ఈ నెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి జి.బాబు, డా నాగరాజులు కోరారు.గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లా డుతూ నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరాల లోపు వారందరికీ ఈ నెల 11 న అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలన్నారు. పిల్లలలో నులి పురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం ,రక్తహీనత ,ఆక లి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల పిల్లలలో ఈ సమస్యల నుండి చాలా వరకు మెరుగుదల కనిపిం చిందన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు ఇవ్వబడతాయని ,బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రా లలోనే మాత్రలు తప్పకుండా ఇప్పిం చాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రం ,పాఠశాల, కళాశాల కు ఒక అంగన్వాడీ కార్యకర్త ,ఆశా కార్యకర్త,ఏఎన్ఎంలను అను సంధానం చేశామన్నారు. గురుకుల పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు ,నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో విద్యార్థులకు అందించాలన్నారు. అల్బెన్డో జోల్ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడద న్నారు. పిల్లలకు చేతుల శుభ్రత, మంచి ఆహార అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కలిగించాల న్నారు.ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని, రెండు సంవత్సరములు ఆ పై 19 సంవత్సరముల వారందరికీ ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాల న్నారు. ఇది కూడా భోజనానంతరం వీరందరికీ మాత్రలు ఇవ్వాల నారు. ఈ సమావేశంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు అరుణ్ ,మాధవి, రేణుక,మానస ,మండల స్థాయి ప్ర భుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపా ధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పిహెచ్ఎన్, హెచ్ఈఓ, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ,హెల్త్ అసిస్టెంట్ లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్, కమలాపూర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులకు బీసీలపైన ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చింది

### జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్



**మిర్యాలగూడ ఆగస్టు 7( నినాదం) :** ఇప్పుడు తెలంగాణలో అన్ని పార్టీల రాజకీయ నాయకులకు బీసీలను పై ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొచ్చిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి చేతిలో ముఖ్యమైన మూడు మంత్రి పదవులు ఉన్నాయి ఆ మూడు కూడా బీసీ లకే ఇవ్వవచ్చు మిగిలి ఉన్న కార్పొరేషన్ చైర్మన్ పదవులన్నీ బీసీలకు ఇవ్వవచ్చు ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయవచ్చు అలాగే బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు బీసీల చిన్నచూపు ఏ ఒక్కరికి మంత్రి పదవిలో కానీ ఉద్యోగ అవకాశాల్లో కానీ రిజర్వేషన్ కల్పించకపోగా స్థానిక సంస్థల్లో 27 శాతానికి కుదించిన సంగతి మర్చిపోయారా గత 15 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి బీసీ ప్రధానమంత్రి అని చెప్పుకొని మోడీ గారు బీసీ బిల్లును ఆమోదించకున్న అసెంబ్లీలో బీసీ బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిన బిజెపి నాయకులు కేంద్రం బీసి రిజర్వేషన్ ఆమోదింప చేయకుండా ఈడబ్ల్యూఎస్ బిల్లును వ్యతిరేకించని తెలంగాణ బిజెపి నాయకులు ఈ డబ్ల్యూ ఎస్ లో కూడా మైనార్టీలు ఉన్న సంగతి మర్చిపోయారా గల్లీలో అలాగే ఢిల్లీలపై ఉత్తుత్త ధర్నాలు బీసీలను మోసగించే ధర్నాలు ఎందుకండి అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు 42 శాతం ప్రమోషన్లు ఇవ్వండి అంతేగాని ఉత్తుత్తి ధర్నాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో బీసీలను మోసం చేసే నాయకులకు చరమగీతం రోజు దగ్గర పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిపట్ల వినోద్ కుమార్ బీసీ సంఘం నాయకులు చింతపండు ఎల్లయ్య కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు చేయూతనందిస్తాం

### -చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 7 ( నినాదం) :** చేనేత కార్మికులకు చేతనందిస్తామని చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం – 2025 కార్యక్రమం చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించబడింది.గురువారంఉదయం 9 గంటలకు హైదరాబాద్ రోడ్డు లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం నుండి పద్మ నగర్ వరకు ర్యాలీ నిర్వహించి తదనంతరం.. 11 గంటలకు కలెక్టర్ కాంప్లెక్స్ లోని ఉదయదిత్య భవనం నందు మీటింగ్ నిర్వహించి జాతీయ చేనేత దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేసి అలాగే చేనేత జౌళి శాఖ పథకాలను వివరించడం జరిగినది.నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులను సన్మానించుకొని..త్రిఫ్ట్ ఫండ్ హ్యాండ్లూమ్ – 29 కోట్లు పవర్ లూమ్ త్రిఫ్ట్ – 11 కోట్ల రూపాయల చెక్ లను కార్మికులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్, అబివృద్ధి అధికారి ప్రసాద్, సహాయ అబివృద్ధి అధికారులు గీతరాణి, గోపాల్ రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు గంజి మురళి, చేనేత సంఘాల అధ్యక్షులు ఆంజనేయులు, నరసింహ, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబటుల సత్యనారాయణ మరియు కర్నాటి యాదగిరి, దుడుకు సత్యనారాయణ,వనం నర్సింహ, చెరుకు సైదులు, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటు ధరలో కావాల్సినంత ఇసుక



**మిర్యాలగూడ ఆగస్టు 7 ( నినాదం)** అక్రమ ఇసుకను అరికట్టేందుకే సాండ్ బజార్ ను ప్రారంభించారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు గురువారం మిర్యాల గూడ పట్టణంలో ని చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజారను మైనింగ్ శాఖ ఎండి, వైస్ చైర్మన్ భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కలిసి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి చింతపల్లి ఎక్స్ రోడ్ లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ అందుబా టులో కావలసినంత ఇసుక లభ్యమయ్యేలా ఏర్పా టు చేశారు.రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్ట మొదటి సారి మిర్యాలగూడలో ఏర్పాటు చేశామన్నారు.టన్నుకు 1250 రూపాయల చొప్పున కావలసినంత ఇసుక అందుబాటులో ఉంటుం దన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంకా తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు 250 తక్కువ ఇస్తామన్నారని దానిని 500 చేయాలని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా తక్కువ ధరకు ఇసుక తో పాటు, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాల తో మాట్లాడి బస్తాకు 50 రూపాయల చొప్పున తగ్గింపు ధరలో అందించను న్నట్లు తెలిపారు. ఇటికలు కూడా మార్కెట్ రేట్ కంటే ఒక రూపాయి తక్కువ కు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రమ ఇసుక దందాను అరికట్టందుకే సాండ్ బజార్లు ఏర్పాటు చేస్తున్నా మని మైనింగ్ శాఖ ఎండి భూపేష్ మిశ్రా అన్నా రు. ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా జిహెచ్ ఎంసిలో నాలుగు సాండ్ బజార్లు ఏర్పాటు చేశా మని మొట్టమొదటిసారిగా హైదరాబాద్ వెలపల నాలుగు ఎకరాల విస్తీర్ణంలో మిర్యాలగూడలో సాండ్ బజార్ ప్రారంభం చేశామని ఆయన తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయం త్రం 6 గం.కు అందుబాటులో ఉంటుందన్నారు.

## భూభారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



నూతనకల్ ఆగస్టు 7(నినాదం): భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆర్డీవో వేణుమాధవ్ ఆదేశించారు.మండల కేంద్రంలోని గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారునికి నోటీసు జారీ చేసిన తర్వాత విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారునికి సంబంధించిన పాత పహాణీ,కాసర పహాణీతోపాటు లింక్ డాక్యుమెంట్ జిరాక్స్ లను తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతి నిబంధన పై అధికారులు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పులకు తావులేకుండా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,డిటి వంశీరాజ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక డంపు స్వాధీనం



మంథని ఆగస్టు 7 (నినాదం) మంథని మండలంలోని కుచ్ రాజ్ పల్లి గ్రామ సమీపంలో గురువారం అక్రమంగా డంపు చేసిన ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు మంథని ఎస్ఐ దేగ రమేష్ తెలిపారు. గోదావరినది నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేసి డంపు లుగా ఏర్పాటు చేసి లారీల ద్వారా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు ఇసుక డంప్ ను పట్టుకున్నట్లు తెలి పారు. పట్టుకున్న ఇసుక ను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్టు ఆయన తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్.ఎస్.స్వామినాథన్ జయంతి



మంథని టౌన్ ఆగస్టు 07 (నినాదం) : మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి, బోటనీ, జువాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఎం.ఎస్. స్వామినాథన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడుతూ స్వామినాథన్ భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తగా, హరిత విప్లవ పితామహుడుగా ఆయన చేసిన కృషిని వ్యవసాయ రంగానికి అందించిన సేవలను గురించి కొనియాడారు.ఆయన చేసిన కృషి ఫలితంగా భారతదేశంలో ఆహార ఉత్పత్తి ఘననీయంగా పెరిగిందన్నారు. బోటనీ అధ్యాపకులు శేఖర్ మాట్లాడుతూ స్వామినాథన్ జీవిత విశేషాలు సాధించిన విజయాల గురించి వివరించారు. జువాలజీ అధ్యాపకులు దుర్గం కృష్ణ మాట్లాడుతూ స్వామినాథన్ నూతన వంగడాల సృష్టిలో చేసిన కృషి ఫలితమే యిమిడి ,భారత దేశ ఆర్థిక వ్యవస్థకు నూతన జవసత్వాలను అందించారని, విద్యార్థులు స్వామినాథన్ ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్, లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ , అధ్యాపకులు అమరేందర్, ముకుందం, ఫర్హానా, మానస, రజిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సులో గురించి విస్తృత ప్రచారం కల్పించాలి**

**యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 07 (నినాదం): రాబోయే ఆరు నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాకు వెయ్యి మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ రాబోయే ఆరు నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో వెయ్యి మంది యువత కు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పరిశ్రమల శాఖ,బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ,వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి ఉపాధి కల్పించాలని అన్నారు. యువత కు నాణ్యమైన ఉపాధి అవకా శాలు సృష్టించేందుకు అవసర మైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు ఏడు లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేకుండా, వీలీలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు.టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు, వాటి రిజిస్ట్రేషన్, ఉపాధి అవకాశాలు పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూ ర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాం గం తరపున అందిస్తామని,మన జిల్లా కు మాత్రమే పరి మితం కాకుండా హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థల ను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యాసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు, విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు.డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని,డీసీలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పనపై దృష్టి చేయా లని అన్నారు.నాక్ ఆధ్వర్యంలో శిక్షణం ఆరామీ ద్వారా అందించే సిని మాటోగ్రఫీ, సౌండింగ్, వీడియో ఎడిటింగ్, డబ్బింగ్ వంటి కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా వ్యవసాయ అధి కారి, సంబంధిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## తండ్రి వర్ధంతి సందర్భంగా కుమారుడు సేవా కార్యక్రమాలు



కాగజ్ నగర్ (నినాదం): తన తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం తనకు తోచినంత సహాయం చేయాలని మానవత దృక్పథం తోటి ఆలో చించి తన కుమారు డైన వేమూర్ల మధు కానిస్టేబుల్ గా విధు లు నిర్వహిస్తున్నరు వేమూర్ల శంకరయ్య 11వ వర్ధంతి సంద ర్భంగా కాగజ్నగర్ మండలం గొల్లగూడ మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు.సాక్సు.టై. బెల్ట్ .పంపిణి చేశారు కుమారుడు మధు మాట్లాడుతూ తండ్రి పేరు మీద ఇటువంటి కార్యక్రమాలు చేయడం తనకెంతో సంతోషమని సోషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి ఒక్కరికి నాకు తోచినంత సహాయం చేస్తానని ఎవరికి ఇటువంటి ఇబ్బందులు నాకు తెలిపిన నాకు తోచినంత అటువంటి సాయం చేస్తానని కానిస్టేబుల్ మధు తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పర్శ చంద్రశేఖర్ సార్, గొల్లగూడ పాఠశాల హెచ్ఎం కె. జయేందర్ సార్, స్వాతి విద్యార్థిలు, తల్లిదండ్రులు, ఉపసర్పంచ్ మొండి డీలర్ పుల్లయ్య.ఏఎస్ఎం రాజలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు

## పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి



సుల్తానాబాద్ , ఆగస్టు 07(నినాదం) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి రాజకీయంగా రాణించాలని జిల్లా పద్మ శాలి సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి అ న్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ దినోత్సవమైన జా తీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గు రువారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో స్థానిక పూసాల రోడ్ లో చేనేత కార్మికులను సన్మానించి,స్వీట్లు పంపిణీ చేసి చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు వే ముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి అయిల రమే ష్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ ఓదెల దేవస్థాన చైర్మన్ గా చీకట్ల మొండయ్య, డైరెక్టర్ గా సామల యమున లకు నియామకానికి అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయరమణారావు కు మం డల పద్మశాలీ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలి పారు. అనంతరం చేనేత కార్మికులను, మహిళల ను నేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. పెద్ద పల్లి జిల్లా, సుల్తానాబాద్ మండల పద్మశాలి సం ఘం ఆధ్వర్యంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ సామల యమున -హరికృష్ణ దంపతులను సత్కరించారు . ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి, ప్రధాన కార్యదర్శి తుమ్మ రాములు, పో పా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి గాదాసు రవి, జిల్లా సంఘం నాయకులు పెగడ పరశురాములు, ఆడెపు చం ద్రమౌళి, చిప్ప భాస్కర్, భూర్ల ధనుంజయ్, ఎజిపి దూడం ఆంజనేయులు, దూడం లింగమూర్తి,నేత కార్మికులు పాల్గొన్నారు.

## వీరబాద్రియ వీరాముష్టి సంఘం అధ్యక్షుడిగా ఆగుల్ల రాములు



సుల్తానాబాద్, ఆగస్టు 07(నినాదం): సుల్తానాబాద్ మండలం వీరబద్రియ వీరముష్టి సంఘ నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించా రు.ఈ ఎన్నికల్లో అధ్యక్షులు గా ఆగుల్లరాములు , వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి యాదగిరి, ప్రధాన కా ర్యదర్శి కడారిశ్రీను ,కోశాధికారి మల్యాల నరేష్, ఉపాధ్యక్షులు కడారి సంజీవ్, సహాయ కార్యదర్శి మిట్టపల్లి సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఎన్నికైన వారికి సుల్తానాబాద్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు

**-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 07(నినాదం): అక్రమ ఇసుక రవాణా చేస్తే అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురు వారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేశారు.పక్కా సమా చారంతో ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు.

# కోటేశ్వర్ చూపు సజీవం..!

**గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**

**విషాదంలో కూడా నేత్రదానం చేసిన కుటుంబం**

**సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**



**గోదావరిఖని ఆగస్టు 07 (నినాదం):** గోదావరి ఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చేతాల కోటేశ్వర్లు(53) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ప్రతిభ, కుమారుడు రామ్ విఘ్నేష్ ఉన్నారు. బుధవారం సాయంత్రం జ్వరం, అలసటగా ఉందని ఇంట్లో పడుకున్న కోటేశ్వర్లు రాత్రి 7గంటలు దాటినా నిద్రలేవకపోవడంతో, భార్య కోటేశ్వర్లును నిద్రలేపడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన లేదు. ఎంత పిలిచినా పలుకకపోవడంతో, హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కోటేశ్వర్లు నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి దేవి లక్ష్మీనరసయ్య చెప్పగా, దగ్గరి మిత్రుల సూచనల మేరకు విషాదంలో కూడా స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదాత పార్థివ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, రామగుండం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ .ముస్తఫా, నారాయణదాసు మారుతి, పెంట రాజేష్ తోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు జే.వీ.రాజు, కోట రవి గౌడ్, ఐ.సత్యం, గాదం నందు, గట్ల రమేష్, తాండ్ర సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. దుఃఖంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేలా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్, రీజనల్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్, జోన్ ఛైర్మెన్ పి.మల్లికార్జున్ అభినందించారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి



పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 07 (నినాదం): చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్,స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,నేత కార్మికులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతం

**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు**



సుల్తానాబాద్, ఆగస్టు 7(నినాదం): అమ్మ పాలు అమృతంతో సమానమని సుల్తానా బాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల రావు గర్భిణీ స్త్రీలకు సూచించారు. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరస య్య పల్లి గ్రామంలో తల్లిపాలవారోత్సవాలను ఘ నంగా నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్ట ర్ జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ల సహకారం తో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యా లయంలో గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కార్యకర్తల తో కలిసి సీమంతం కార్యక్రమంలో భాగంగా.. ప సుపు, కుంకుమ, గాజులు, మిఠాయి, పండ్లతో పాటు చీరలను అందజేశారు. అనంతరం ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన జరిపించి, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు. లయన్స్ క్లబ్ సమాజానికి అవసరమైన అనేక వి నూత్నమైన సేవా కార్యక్రమాలను చేపట్టి, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తుందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూ పల్లి తిరుమల్ రావు, తోపాటు 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబ మూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, పద్మనాయక వెలుమ సంఘం అసోసియేట్ డైరెక్టర్ జూపల్లి మాధవరావు, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి,అంగన్వాడి టీచర్ సునీత, పంచాయతీ కా ర్యదర్శి మౌనిక, కారోబార్ సంపత్, ఆశా కార్యకర్త జమున, ఏఎన్ఎం భూలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యా యుడు రాజు, విజయ్ కుమార్ లతోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మంచిర్యాల తిరుపతి మధ్య ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7(నినాదం):** మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు రఘునాథ్ డిమాండ్ చేశారు. బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైల్వే జీఎం సం జయ్ కుమార్ శ్రీవాస్తవకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్ ఎస్ జి 3 కేటగిరీ లో ఉందని ఏడాదికి 23 కోట్ల రూపాయల పైగా ఆదాయం 13 లక్షలకు పైగా ప్రయాణికులు వెళు తున్నప్పటికీ ఇక్కడ వందే భారత్ రైలు మరియు ఇతర రైళ్లు మాత్రం నిలువడం లేదన్నారు. మంచిర్యాల జిల్లా నుండి అనేక మంది వ్యాపార స్తులు మరియు ప్రజలు నిత్యం ఉత్తర మరియు దక్షిణ భారత దేశం వైపు ప్రయాణం చేస్తుంటారని అయి నప్పటికీ ఇక్కడ ప్రధాన రైళ్ళకు హాల్టింగ్ లభించడం లేదని జీఎంకి తెలిపారు. మంచిర్యాల లో నాగ పూర్ - సికింద్రాబాద్ రైలు మంచి ర్యాలలో రైలు నిలుపుదల చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉం టుందని రైల్వేకు ఆదాయం వస్తుం దని తెలిపారు. చెన్నై సెంట్రల్ నుండి భగత్ కి కోటి (జోధ్ పూర్) వెళ్లే వీక్లీ రైలు వరంగల్ తర్వాత బల్లార్షాలో హాల్టింగ్ ఉందని కావున రాజస్థాన్ వెళ్ళే ప్రయాణికుల సౌక ర్యం కోసం మంచిర్యాల రైల్వే స్టేషన్లో రైలుకు హాల్టింగ్ ఇవ్వాల ని కోరారు. మంచిర్యాల, ఆసిఫా బాద్ జిల్లాల నుండి నిత్యం వేల మంది ప్రజలు తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తూ ఉంటారని అయినప్పటికీ మంచిర్యాల నుండి తిరుపతి కి రైలు లేకపోవడంతో ఇక్కడి ప్రయాణికులు కరీంనగర్ వరంగల్ వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని కావున మంచిర్యాల నుండి తిరుపతికి నూతన రైలు ఏర్పాటు చేస్తే రైల్వేకు ఆదాయం తో పాటు ప్రయాణికు లకు సౌకర్యం గా ఉంటుందని తెలిపారు. మంచి ర్యాల పట్టణం హమా లివాడ అండ ర్ బ్రిడ్జి నిర్మాణం అనంతరం రైల్వే గేట్ మూసివే యడంతో నిత్యం టు టౌన్ కు వెళ్లే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సౌకర్యార్థం పాత రైల్వే గేట్ వద్ద గుడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరడం జరిగింది. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7(నినాదం):** విద్యుత్తు వినియోగదారులు, సిబ్బంది అప్రమత్తత తోనే ప్రమాదాలు నివారించవచ్చని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్, సీఈ ఆపరేషన్ అశోక్ పేర్కొన్నారు. గురువారం నస్పూర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో ని విద్యు త్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలనీ, ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే పరిష్కారం చేయాలని పేర్కొన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో కరెంటు తో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తెలిపినారు. సిబ్బంది గ్రామాలలో కి వెళ్లి, పల్లెభాట, పొలంబాట, పట్నం బాట నిర్వహించి ప్రజలకు విద్యుత్ ప్రమాదాల విషయంలో అవగాహనా కల్పించాలని ఆదేశించారు.ప్రమాదాలు జరగకుం డా చూడాలని సూచించాడు.రైతులకు వ్యవసాయ కనెక్షన్ త్వరతగతిన ఇవ్వాలని ఆదేశించారు. ప్రమాదకరం గా వున్న లైన్లో లోపాలు, పొట్టి పోల్స్, లూస్ లైన్స్, వంగిన పోల్స్ ఎత్తు తక్కువ వున్నా ట్రాన్స్ఫార్మర్ గద్దె లను గుర్తించి సరిచేయాలని ఆదేశించారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత తప్పనిసరి



**కోదాడ,ఆగస్టు 7(నినాదం):** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఆయిల్ సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.కోదాడ మండల పరిధిలోని గుడిబండ శివారులోని అంజన్ ఇండి యన్ గ్యాస్ గోడౌన్ వద్ద గురు వారం అగ్నిప్రమాద నియంత్రణకు డెమో ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ టయప్ కంపెనీ బ్రాండ్స్ డాడీ రూ పొందించిన ఆటో ఫెయిర్ ఎస్టింగ్ మిషన్ ప్రతి గృహంలో అమర్చుకో వాలని సూచించారు. విద్యుత్, గ్యాస్, ఇతర అగ్ని ప్రమాదాలను ఈ యంత్రం నియంత్రిస్తుందని పేర్కొన్నారు. యంత్రం యొక్క ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం డెమోలో పాల్గొని విజయవంతంగా ప్రయోగం చేశారు. నల్గొండ సేల్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, కంపెనీ ప్రతినిధులు శైలేష్, దీపిక, అంజన్ గౌడ్, రాజశేఖర్, శ్యామ్ తదితరాలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**-ప్రగతి స్కూల్ అధినేత గర్రెపల్లి సురేందర్**



**సుల్తానాబాద్, ఆగస్టు 07(నినాదం):** ప్రొఫెసర్ జయశంక ర్ జయంతిని పురస్క రించుకొని వ్యాసర చన పోటీల్లో ప్రతి భను కనపరిచిన వి ద్యార్థులకు బహుమ తులు ప్రగతిస్కూల్ కరెస్పాండెంట్ గర్రె పల్లి సురేందర్ అందజేశారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ని ప్రగతి స్కూల్ లోప్రొపెసర్ జయశంకర్ జయం తి పురస్కరించుకొని వ్యాసరచన,క్విజ్ కంపిటేష న్ లొ ప్రతిభ కనపరచిన విద్యార్థులు వర్షిత, సహ స్ర, అనన్య, అయేషా, సాహితీ,క్రీతిక, శరత్, అను రాగ్ పటేల్, శివ యశ్వంత్ విష్ణు వర్ధన్ లకు ప్రగతి స్కూల్ కరెస్పాండంట్ గర్రెపల్లి సురేందర్ అందజే సి, అభినందించారు.ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు,మాజీ స ర్పంచ్ వెంకటేశ్వర్ రావు,విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షు లు శివపల్లి రాజేశం,ప్రిన్సిపాల్ గర్రెపల్లి కావ్య, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, పాఠశాల ఇంచార్జ్ కేరళ గోపి, నవతదేవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాను పర్యాటకంలో
# ఉన్నతంగా తీర్చిదిద్దాలి..

**రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం. పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు07(నినాదం):** ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్తూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేస్తున్నారు. ఇట్టి నిధులలో రూ. 15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టీజీయుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప చారిత్రక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల కు వివిధ కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్తూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. నిర్మాణం, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సైదులు, నేలకొండపల్లి మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎన్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజా పోరాట యోధుడు అమరజీవి అయోధ్య
## పడి లేచిన కెరటం ఉదయిస్తూనే అస్తమించిన కామ్రేడ్
### అయోధ్య అంతిమ సంస్కరణ సభలో సిపిఐ అగ్రనేతలు







**మణుగూరు ఆగస్టు 7(నినాదం న్యూస్):** ప్రజా సమస్యలే పోరాట యోధుడిగా నిత్యం అలుపెరుగని పోరాటం చేసి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిష్క్రమించని పోరాట యోధుడు అమరజీవి అయోధ్య సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని, సిపిఐ పార్టీ అగ్రనేతలు రాష్ట్ర అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామాంజరంలో వేలాదిమంది అభిమానులు మధ్య కన్నీటి వీడ్కోలు యాత్రను భారత కమ్యూనిస్టు పార్టీ కళాబృందం వారు గేయాలతో ఎర్రజెండాల మధ్య రంగురంగుల మెలిసే పువ్వుల మధ్య అంతి మయాత్ర కన్నీటి వీడ్కోలు స్వాగతం పలికింది. అక్కడజరిగిన కామ్రేడ్ అయోధ్య చారి అంతిమ సంస్కరణ సభలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాలుగు దశాబ్దాల పాటు ప్రజాసేవలు ప్రజా పోరాటాలు అలుపులేని నిరసనలు తెలియజేసిన అమరజీవి అయోధ్య చారి మరణించాడు అంటే నమ్మలేని పరిస్థితిలో ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఆయన పోరాట సమయంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ప్రాణాలను ఎదురొడ్డి ప్రజల కోసం పోరాటం చేసిన కామ్రేడ్ అయోధ్య చారి పడి లేచిన కెరటం ఉదయిస్తూనే అస్తమిం చిన కామ్రేడ్ అయోధ్యచారి ఎన్నటికీ మృత్యుంజయుడని వారు పేర్కొన్నారు. ప్రజా ఉద్యమంలో ప్రజల కోసం జైలు జీవితం గడిపిన నేత పోలీసులు లాటిలు కేసులు దెబ్బలుతిన్న నేత తలవంచక వెను తిరగని నేత అనివారు అభివర్ణించారు. సిపిఐ పార్టీ మూల స్తంభాల్లో ఒకరైన అయోధ్య చారి ఈ ప్రాంతంలో 50 సంవత్సరాలుగా పార్టీని పటిష్టంగా ఉంచుతూ పాలకవర్గాలకు చెమటలు పట్టించిన నేత కామ్రేడ్ అయోధ్య చారి అని వారు స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదంలో అస్తమించిన ఎర్ర సూర్యుడు ఉదయాన్నే తన స్వరాన్ని మూగ బోయిన ప్రజా నేత గురుతర బాధ్యతను ఎరిగిన మహాయోద్యుడు అని వారు స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో 4 దశాబ్దాల పాటు భూపోరాటాలు పోడు భూముల పోరాటాలు పేద నిరుపేద అట్టడుగుస్థాయిలో జీవనం సాగిస్తున్న ప్రజల కోసం నేనున్నానంటూ ఆపన్న హస్తం అందించిన నేత అయోధ్యని వారు స్పష్టం చేశారు. తలవంచని వెనుదురుగని పోరాట తరిమిలో తన జీవితాన్ని అంకితం చేసిన ఎర్ర సూర్యుడు కామ్రేడ్ అయోధ్య చారి. భావ ప్రకటన ఐక్యత భావాలు సామాజిక స్పృహ స్నేహ సీలి ప్రజా నేత అయోధ్య. యుక్త వయసు నుంచే పార్టీ ఆవ భావాలను ఆకలింపుచేసుకొని తన రక్తాన్ని మరిగించి ప్రజలలో ఒకరై అనేక త్యాగాలు చేసిన మహాయోధుడని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనుల కార్మికుల సమస్యలు,భద్రాద్రి పవర్‌ప్లాంట్ కార్మికుల సమ స్యలు, భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వ ఉన్నత అధికారులను పాలకవర్గాలను చెమటలు పట్టించిన నేత అయోధ్యని వారి అభివర్ణించారు. అసాంఘిక శక్తులు తీవ్రవాది సంఘాల నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ఎదురుండి పోరాడి నాలుగు దశాబ్దాల కాల యోధుడు కామ్రేడ్ అయోధ్య చారి అని అన్నారు. కలతలున్న కాపురాలను కలిమిలేని ఐక్యతను కలిగించి ఎన్నో కుటుంబాలను చక్కదిద్దిన కుటుంబ పెద్దగా కూడా ఈ ప్రాంత వాసులు మరిచిపోలేని శిరస్మరయ గుర్తుగా మిగిలిపోతాడు అని వారు పేర్కొన్నారు. తల్లి జన్మనిస్తే తండ్రి మార్గాన్ని చూపితే పోరుబాటను చూపిన నేతే అయోధ్య చారిని వారు పేర్కొన్నారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతంలో ఎన్నటికీ పోల్చలేని విషాద సంఘటనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో భూ పోరాటాలు పెత్తందారి వ్యవస్థ పై పటేళ్లు,పట్వారి వ్యవస్థపై కూడా పోరాటం చేసిన యోధుడు అయోధ్య చారిని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు షాబీర్, సిపిఎం పార్టీ చెందిన జిల్లానేతలు,తెలుగుదేశం పార్టీకి చెందిన మండల నాయకులు, బిటిపి ఎస్ కార్మికులు, సింగరేణి కార్మికులు, సిపిఐ పార్టీ కార్యకర్తలు నేతలు పార్టీ అభిమానులు గ్రామస్తులు వేలాదిగా పాల్గొన్నారు.

# కుల వృత్తుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ వేద పండితుల మధ్య పూర్ణకుంభ స్వాగతం. తట్ట చమ్మస్ బహుకరించిన**
## కందుల సంధ్యారాణి..





**గోదావరిఖని ఆగస్టు 07 (నినాదం):** జిల్లాల పర్యటనలోభాగంగా స్థానిక శ్రీమయు గ్రాం డ్ హోటల్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్‌రావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా రామగుండం ప్రాంతానికి విచ్చేసిన అధ్యక్షునుకి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పూర్ణకుంభ స్వాగతం పలికారు. సింగరేణి కార్మికుల గుర్తుగా కందుల సంధ్యారాణిబీఎంఎస్‌నాయకుల ఆధ్వర్యంలో తట్టా చెమ్మస్‌ను బహూకరించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూరామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు మరోసారి రామ గుండంలో పర్యటిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు.కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయ త్నిస్తున్నదని, కులవృత్తుల వారిగా సంక్షేమా నికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర పథకాలను అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కుల వృత్తులన్నీ వెనుకబడిన కులాలకు చెందినవేనని, బీసీలకు మేలు చేసేందుకు మోదీ సర్కారు పనిచేస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం అయిందని ఆరోపించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ సింగరేణిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.సింగరేణి కార్మికుల సమస్య లతో పాటు సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కోల్బెల్ట్ ప్రాంతంలో ప్రత్యేకంగా పర్యటిస్తానన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉండే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యా యం చేసే విధంగా పనిచేస్తుందని వెల్లడిం చారు. ప్రజల సమ స్యలను గుర్తించి పనిచేస్తున్న మోదీ ప్రభుత్వంలోనే ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈసందర్భంగా పలు కులసంఘాలు, పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, మాజీ ఎంపీ బొర్ల కుంట వెంకటేష్, గోమాస శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు చందు పట్ల సునీల్ రెడ్డి, బల్మూరి వనిత, మేరుగు హన్మంతుగౌడ్, నల్ల మనోహర్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి,బిఎం ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, క్యాతం వెంకటరమణ, గాండ్లధర్మపురి, తోట కుమారస్వామి, పిడుగు కృష్ణ, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండ బోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, మేర్గు నరేష్, ఐత పవన్, ఆకుల శశి, ఊరగొండ అపర్ణ ,నాయకులు కోడూరి రమేష్, ముసుకుల భాస్కర్ రెడ్డి,మూకురి రాజు, జక్కుల నరహరి, అందె రాజకుమార్ చారి, జక్కుల పద్మ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 7(నినాదం):**విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. గురువారం ఆమె పీఏ పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, డైనింగ్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.వంటగదిలో వంట వండేందుకు ఇంకా కట్టెల పొయ్యినిఉపయోగిస్తుండడాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎల్పీజీ కనెక్షన్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలుతీసుకోవాలని,మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు.కలెక్టర్ ఆయా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు వివిధ అంశాలపై పాఠాలు చెప్పారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

NINADAM CINEMA

# విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత



సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.

# సినీ కార్మికుల సమ్మె.. చిన్ననిర్మాతల భేటీ



టాలీవుడ్‌లో గత 5 రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీసాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్యపై మాట్లాడే అధికారం ఉంది. తొందర లోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బతికితేనే సినిమా బతుకుతుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

# మణిరత్నం మరో లవ్‌స్టోరీ
## యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ

Mani Ratnam



ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు.

తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీరుక్మిణి వసంత్ హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించను న్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతు న్నాయి.



నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.




## శ్రీలీలతో నిర్మాతలకు భరోసా
### హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగ్గైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏటు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టెన్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్స్ట్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుం దా ఎ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.

# అర్జున్ చక్రవర్తి నుంచి
# మేఘం వర్షించదా పాట



**టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు.**



విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టుకున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్‌ని అందించారు. పబ్లిసిటీ డిజైన్ స్టైల్ టిల్ట్ స్టూడియోస్, వివిఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ వివిఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్‌ఓగా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787